70496

70496

VISALAANDHRA, VIJAYAWADA, Phone 375 *** Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 15 సంచిక 217 | విజయవాడ 10-11-1965 బుధవారం | 4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

అందరికి నిత్యావశ్యములు
కాస్మస్ కస్తూరి మాత్రలు
జింజర్
కరజ్ గోరోజన మాత్రలు
బాలికస్
నీలా (సాయిలోయిల్) ఉత్తమమైన కేశముల సంరక్షణకు
సంజీవి గా యు సంజీవి

మా స్టాకిస్టులుగా నుంపుటకుమీకిష్టమేనా?

విశాఖ నౌకాస్థావరం అభివృద్ధికి రష్యా ప్రవీణుల సాయం

త్వరలో భారత్ కొన్ని సబ్మెరీన్లను పొందనున్నట్లు నౌకాదళాధిపతి వెల్లడి

విశాఖపట్నం, నవంబరు 8

విశాఖపట్నంలో నౌకాదళ స్థావరం ఏర్పాటు విషయంలో భారత నౌకాదళానికి సలహా యిచ్చేందుకు రష్యా నావల్ ప్రవీణుల బృంద మొకటి త్వరలో ఇక్కడకు రానున్నదని నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ బి. యస్. సోమన్ నేడిక్కడ చెప్పారు.

నేడు విశాఖపట్నం నౌకాస్థావరంవద్ద జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ప్రసంగిస్తూ త్వరలోనే భారతదేశం కొన్ని జలాంతర్గాములను పొందనున్నదని శ్రీ సోమన్ తెలియజేశారు.

భారత నౌకాదళ విస్తరణ కార్యక్రమం శీఘ్రగతిని కొనసాగుతూవున్నదని, కాలంచెల్లిన పాత నౌకలస్థానే త్వరలోనే ఆధునికమైన నౌకలను ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

బొంబాయివద్దగల మజగాన్ డాక్‌యార్డులో ప్రస్తుతం యుద్ధనౌకల నిర్మాణం కొనసాగుతున్నదని తెలియజేశారు.

ఈ సందర్భంగా కమాండర్ సి. యం. రీలీకి, మరొక నౌకాదళ అధికారి రామనాథ్‌కు రాష్ట్రపతి నౌకాసేనపతకాలను వైస్ అడ్మిరల్ బహూకరించారు.

దీనికిముందు శ్రీ సోమన్ సైనికవందనం స్వీకరించారు.

విపత్కర పరిస్థితిలో తన సహచరులను ఏకంచేసి అత్యంత సాహసోపేతంగా తన కార్యకలాపము నిర్వహించి నౌకాదళ ఉన్నత సాంప్రదాయాలను నిలబెట్టినందుకు కమాండర్ రీలీకి రాష్ట్రపతి నౌకాసేన పతకాన్ని బహూకరించారు.

1965 లో "లిటిల్ అండమాన్" అన్న చిన్న మోటారు నౌకను బొంబాయి నుంచి పోర్టు బ్లైరుకు చేర్చే కార్యక్రమం నౌకాదళానికి అప్పగించబడింది. ఈ మోటారు నౌక నదులలోనూ, కాలువలలోనూ నడపడానికి రూపొందించబడింది. ఇది సముద్రమార్గంలో ప్రయాణించడానికి పనికిరాదు. దీనిని బొంబాయినుండి అండమాన్సు ప్రత్యేకించి వర్షాకాలంలో తీసుకెళ్ళడం అత్యంత కష్టనష్టాలతో కూడుకున్నది. ఈ బాధ్యతను కమాండర్ రీలీ స్వచ్ఛందంగా స్వీకరించి ముగ్గురు నౌకాదళ అధికార్లతో 25 మంది సిబ్బందితో సహా బొంబాయినుండి ప్రయాణం సాగించారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో సముద్రపు అటుపోట్లకు తట్టుకొని ఈ కార్యక్రమాన్ని కమాండర్ రీలీ పూర్తిచేశారు. ఒక పర్యాయం సముద్రంలో ఈ మోటారు నావ దెబ్బతిని మరమ్మతులకోసం రేవుకు చేర్చవలసివచ్చింది. దానిలోని సిబ్బందినంతటినీ మరొక పెద్ద నౌకలోనికి పంపించి ఈ నౌకను దానికికట్టి తీసుకువెళ్ళవలసినదిగా కోరినప్పటికీ దానిని నిరాకరించి ఈ నావను నడిపే బాధ్యతను కమాండర్ రీలీ స్వయంగా చేపట్టి ముందుకు సాగారు.

అండమాన్ అధికారులకు ఈనావను సురక్షితంగా అప్పగించారు. ఈ విధంగా కర్తవ్య నిర్వహణలో ప్రతికూల పరిస్థితులనేటినీ లెక్కచేయక అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శించారు.

అండమాన్ ప్రాంతంలోని చిక్కటి నేలలలో గుండెవరకూ వున్న నీటిలో తుఫానులో దూకిపోయిన 8 మంది సైనికులను ఆయుధాలు తదితర సామగ్రితోసహా రక్షించడంలో తన స్వీయక్షేమాన్ని కూడా లెక్కచేయక శ్రీ రామనాథ్ ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకు రాష్ట్రపతి నౌకాసేన పతకం బహూకరించబడింది.

ఆంధ్ర వీరునికి రాష్ట్ర ప్రభుత్వ నగదు బహుమతి

హైదరాబాదు, నవంబరు 8

లాహోర్ రంగంలో పాక్ సేనలతో జరిగిన యుద్ధంలో వీరోచిత ధైర్య సాహసాలను ప్రదర్శించిన ఆంధ్ర వీరుడు మేజర్ యం.ఎ. ఖానుకి మూడువేల రూపాయల నగదు బహుమతిని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది.

హంగరీ మంత్రి

న్యూఢిల్లీ, నవంబరు 8

హంగరీ లఘు పరిశ్రమల మంత్రి శ్రీమతి జోసెఫ్‌నాగ్ నేడు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. యన్. సింగ్‌తో సంభాషించారు. వివిధ రంగాలలో భారత - హంగరీ దేశాల సహకారాభివృద్ధిని గురించి చర్చించారు.

ఆంధ్రకు తుంగభద్ర నీరు వదలడానికి మైసూరు సమ్మతి

ఢిల్లీలో ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల ఒప్పందం

పరిహారంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకారం

న్యూఢిల్లీ, నవంబరు 8

తుంగభద్ర ప్రాజెక్టునుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీరు సరఫరా చేయడానికి మైసూరు ప్రభుత్వం నేడు సమ్మతించింది.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టరు శ్రీ కె.యల్.రావు సమక్షంలో ఆంధ్ర మైసూరు ముఖ్య మంత్రులు ఈ నీటి సరఫరా సమస్యపై ఒక ఒప్పందానికి వచ్చారు.

లక్ష, లక్ష యాభై ఎకరాల మధ్య భూమికి సరిపడిన నీటిని మైసూరు ప్రభుత్వం ఆంధ్రకు సరఫరా చేస్తుంది. దీనికి బదులుగా ఆంధ్ర 1966 వేసవి రెండు నెలల్లోను 25 మిలియన్ వాట్సు విద్యుచ్ఛక్తిని మైసూరుకు సరఫరా చేస్తుంది.

తుంగభద్ర నీటి సరఫరా వల్ల ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో కనీసం లక్ష ఎకరాలలో రెండవ పంట పండించడానికి వీలు కలుగుతుంది.

గుంటూరుజిల్లా కర్లపాలెం గ్రామ వాస్తవ్యులు వెంకటేశ్వర సిద్ధాంతిగారు [illegible] మీటరును వాడినారని తీసుకువచ్చిన నేరముల విచారించి బాపట్ల 1 వ తరగతి మేజిస్ట్రేటుగారు వారికి రు 210లు జరిమానాను విధించినారు. చీరాల మునిసిపల్ కొలతల యిన్స్పెక్టరు ప్రాసిక్యూషను జరిపారు.

అమెరికా భస్మాసుర హస్తం

మళ్ళీ దక్షిణ వియత్నామ్ గ్రామంపైన అగ్నివర్షం

సైగాన్, నవంబరు 8

అమెరికా యుద్ధ విమానం నేడు పొరపాటున దక్షిణ వియత్నామ్ గ్రామం పైననే బాంబులను వేసింది. ఇలాంటి పొరపాటు జరగడం రెండు వారాలలో ఇది రెండవసారి.

అమెరికా విమానం 250 పౌనుల బరువుగల 8 బాంబులను ఆ గ్రామంపై వేసింది. ఫలితంగా ఒక మహిళ చనిపోయిందట. మరొక పసిపాప గాయపడ్డారట.

యుద్ధఖైదీలపట్ల అంతర్జాతీయ మర్యాదల పాటింపు

న్యూఢిల్లీ, నవంబర్ 8

పాకిస్తాన్‌కు చెందిన యుద్ధఖైదీల విషయంలో మనం మాత్రం అంతర్జాతీయ సంప్రదాయాలన్నిటినీ యథావిధిగా పాటిస్తున్నాం అని రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

మనవారిని పాకిస్తాన్‌లో ఎలా చూస్తున్నారో తెలియదు. కచ్ పోరాట సందర్భంలో తమకు చిక్కిన భారతీయ ఖైదీలను వారి తమ సిద్ధాంతాల్ని మార్చేయడానికి ప్రయత్నించి యిప్పుడూ చేస్తున్నారేమో మన వద్ద సమాచారంలేదు అన్నారాయన.

విల్సన్‌తో భేటీకి స్మిత్ నిరాకరణ

శాలిస్‌బరీ, నవంబర్ 8

బ్రిటిష్ ప్రధాని విల్సనును మళ్ళీ లండనులో కలుసుకొని, రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై చర్చించవలసినదిగా కోరినప్పటికీ రొడీషియా ప్రధాని స్మిత్ తిరస్కరించారు.

రొడీషియా మంత్రివర్గం నేడిక్కడ సమావేశమై నాలుగు గంటలపాటు చర్చలు జరిపింది. ఆ సమావేశంనుంచి బయటకు వచ్చిన ప్రధాని స్మిత్‌ను పత్రికా విలేకరులు కలుసుకొని "మీరు మళ్ళీ లండన్‌లో విల్సన్‌ను కలుసుకోబోతున్నారా?" అని ప్రశ్నించగా "అది నాకు తెలియదు" అని సమాధాన మిచ్చారు.

రొడీషియా సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వ ప్రయత్నాలు

రాణి ఎలిజబెత్ సంతృప్తి

లండన్, నవంబరు 8

రొడీషియా స్వాతంత్ర్య సమస్య సంప్రదింపుల ద్వారా పరిష్కరించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం తన శాయశక్తుల ప్రయత్నించిందని రాణీ ఎలిజబెత్ ప్రస్తుత పార్లమెంటు ఆఖరి సమావేశ ప్రసంగంలో అన్నారు.

గత 12 మాసాలుగా విదేశీ వ్యవహారాల్లో ప్రభుత్వం అవలంబించిన విధానానికి సంబంధించిన అంశాలను ఈ ప్రసంగంలో రాణి ప్రస్తావించారు.

రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై సంప్రదింపులద్వారా, రొడీషియా ప్రజలందరికీ ఆమోదయోగ్యంగాను, ఒక గౌరవప్రదమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు, బ్రిటిష్ ప్రభుత్వం తన శాయశక్తుల కృషి కొనసాగించగలదని రాణి ఎలిజబెత్ తన ప్రసంగంలో అన్నారు.

ఖమ్మంజిల్లాపైకి ఉరుకుతున్న క్షామదేవత

తిండి కరువుతోడు మంచినీటి కొరతకూడా తప్పనట్టేనా?

రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 8

ఖమ్మంజిల్లాలో ఘోరమైన కాటక పరిస్థితి ఏర్పడే ప్రమాద సూచనలు కన్పిస్తున్నవని రెవెన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

వర్షాభావంవల్ల ఆ జిల్లాలో దాదాపు అన్ని ప్రాంతాలలోను పంటలు పూర్తిగా నాశనమై పోయినట్లేనని ఆయన ఖమ్మంజిల్లాలో పర్యటించి వచ్చిన పిమ్మట యిక్కడ పత్రికా ప్రకటన జారీచేశారు.

ఖమ్మం జిల్లాలో ఎక్కడ చూసినా పైరులు ఎండిపోతున్న దృశ్యాలే కన్పిస్తున్నాయి. నీటి వనరులన్నీ యెండిపోయాయి. రాబడి, పరిస్థితి దక్కుతుందన్న ఆశ లేదన్నారు.

వచ్చే కొద్దిరోజులలోనూ వర్షాలు పడకపోతే, జొన్నపైరు కూడా పూర్తిగా నాశనమైపోతుంది.

అనేక గ్రామాలలో మంచినీటి కరువు, పశుగ్రాసం కరువు ఏర్పడే ప్రమాదం వుంది. ఆహార ధాన్యాల కొరతను అనేక గ్రామాలు ఎదుర్కొనక తప్పదు.

ఖమ్మం జిల్లాలో పరిస్థితిపై పూర్తి నివేదికను జిల్లా అధికారులు త్వరలోనే ప్రభుత్వానికి పంపనున్నారని మంత్రి రామచంద్రారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఆహారపు పరిస్థితిని ప్రజలు, చిత్త స్థైర్యంతో ఎదుర్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ జిల్లా ప్రజల సహాయార్థం ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలను చేపట్టింది. కరువుపనులు వెంటనే ప్రారంభించి, ప్రజలకు పనులు చూపాలని కలెక్టరుకు ఉత్తర్వులు జారీచేశామని ఆయన తెలిపారు.

శిస్తు రెమిషన్ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. ప్రభుత్వ బకాయిల వసూలు నిలుపు చేయడమవుతుంది.

అవసరమైనచోట్ల వెంటనే మంచినీటి బావులను మరింత లోతుగా త్రవ్వడం జరుగుతుందని కూడా ఆయన వెల్లడించారు.

సంజీవరెడ్డి హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 8

దేశంలోని ఆహార పరిస్థితి ప్రమాదకర స్థాయిలో పడిందని కేంద్ర ఉక్కు-గనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు. ఆహార దిగుమతులు లేకుండా పరిస్థితిని ఎదుర్కోవడం ఏమాత్రం సాధ్యం కాదని ఆయన అన్నారు.

చెరువు లోతట్టులలోను పైరులు

తుంగభద్ర, [illegible], కొయినా, తదితర రిజర్వాయరు గర్భాలలోను, చెరువు లోతట్టులలోను పైరులు పండించాలని, ఇందుకుగల నిషేధాల్ని తాత్కాలికంగా తొలగించాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె.యల్.రావు సూచించారు. ఈ భూములలో పంటలు విపరీతంగా పండగలవన్నారు.

ఈ విధంగా దక్షిణ రాష్ట్రాలలో నాలుగైదు లక్షల ఎకరాలను వెంటనే సాగులోనికి తేవచ్చునని డాక్టర్ కె. యల్. రావు అంచనా వేస్తున్నారు.

వ్యవసాయ పనులకు సరఫరాచేసే విద్యుచ్ఛక్తి రేటును తగ్గించాలని కూడా ఆయన సూచించారు.

ఈ సమావేశంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా ప్రసంగించారు.

పోటీపార్టీ జాతీయ వ్యతిరేక విధానాలు

నిరసనగా కేరళ పోటీపార్టీ నాయకుడు శ్రీ ఎ. ఆర్. కుట్టి రాజీనామా

తిరువనంతపురం, నవంబరు 8

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న జాతీయ వ్యతిరేక విధానాలకు నిరసనగా తాను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా యిస్తున్నానని క్విలన్ జిల్లా మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ ఎ. ఆర్. కుట్టి నేడు ఒక పత్రికా ప్రకటన చేస్తూ వెల్లడించారు.

శ్రీ కుట్టి క్విలన్ మునిసిపాలిటీలో సభ్యులు కూడా. తన రాజీనామాపై యీరోజు ఒక ప్రకటనచేస్తూ శ్రీ కుట్టి ఎన్నో త్యాగాలతో నిర్మించుకున్న పార్టీని "నాశనం చేసే జాతీయ వ్యతిరేక మైనారిటీ నాయకత్వ(వర్గం)"వల్ల నేడు తెరవుగా [illegible] తెలియజేశారు.

భారతపై పాకిస్తాన్ దురాక్రమణను సమర్థించిన చైనా, పాకిస్తాన్ దేశాలు తప్పుదారి పట్టించిన విధానాన్ని బలపరచగా, జాతీయ రక్షణ ప్రయత్నాలను అన్నివిధాలా సమర్థించవలసి వుండగా, తాము, తిరువనంతపురం [illegible] వున్న కొందరు మార్క్సిస్టు [illegible] పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా [illegible] అయితే, యీ పట్టి [illegible] శ్రీ కుట్టి తన ప్రకటనలో తెలియజేశారు.

చైనా, పాకిస్తాన్ దేశాలతో [illegible] అనేక సమస్యలు భారతదేశానికి [illegible] అనివార్యమై వుండదని తాను ఆశిస్తున్నానని ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

చైనా-పాకిస్తాన్ దేశాలు ఆక్రమించుకొన్న అన్ని భారతదేశ భూభాగాలను వారికి కట్టబెట్టి రాజీని కొనుగోలు చేయాలన్నదే పార్టీ మైనారిటీ నాయకత్వ విధానమేనని, శ్రీ నంబూద్రిపాద్ సొంత విధానం కాదని శ్రీ కుట్టి తన ప్రకటనలో వెల్లడించారు.

చైనా పక్షాన్ని అంగీకరించాలా? లేక సోవియట్ యూనియన్ పక్షాన్ని అంగీకరించాలా? లేక స్వతంత్ర పక్షాన్ని అంగీకరించాలా? అన్న తీర్మానంచేయడానికి గత సంవత్సరంలో జరిగిన కలకత్తా మహాసభ వాయిదా వేసిందని, శ్రీ కుట్టి తన ప్రకటనలో తెలియజేశారు.

ప్రస్తుతం మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న విధానం పార్టీ తీర్మానాలకు వ్యతిరేకమే కాకుండా 1948 లో తీసుకున్న విధానాలకు తిరిగి తీసుకొనిపోయే విధంగా వుందని శ్రీ కుట్టి వెల్లడించారు.

గత సెప్టెంబరులో జరిగిన రాష్ట్ర మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సమితి సమావేశంలో జాతీయ రక్షణ ప్రయత్నాలను అన్నివిధాలా సమర్థించాలని నిర్ణయం చేయబడినది. అయితే తర్వాత [illegible] నిర్ణయానికి వ్యతిరేకంగా శ్రీ నంబూద్రిపాద్ ప్రచారము చేయడం ప్రారంభించారని ఆయన అన్నారు.

చైనా [illegible] భారత జాతీయతను [illegible] మార్క్సిస్టు సిద్ధాంతాలకు విరుద్ధమని శ్రీ కుట్టి తన ప్రకటనలో తెలియజేశారు.

ఈ అభిప్రాయాలు తన ఒక్కడివేకావని కేరళరాష్ట్రంలో ప్రత్యేకంగా, తిరువనంతపురం, కొచ్చిన్ ప్రాంతాలలో పుష్కలంగా పార్టీ సభ్యులలో కూడా యిలాంటి అభిప్రాయాలున్నాయని ఆయన అన్నారు.

ఆహార సంస్థచే ధాన్యం కొనుగోలు

న్యూఢిల్లీ, నవంబరు 8

ధాన్యం కొనుగోలుకు ఒకటి రెండుచోట్ల ఆహార సంస్థను ప్రవేశపెట్టాలనే సూచన వున్నట్లు రాజ్యసభలో ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు. వచ్చే ఖరీఫ్ పంట కాలంలో ఆహార సంస్థ ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ ప్రభుత్వాల [illegible] ఆహార ధాన్యాల కొనుగోలు జరుపుతుంది.

సరిహద్దుల్లో పాక్ యుద్ధసన్నద్ధత

భారతదేశంచే ఉథాంట్‌కు ఫిర్యాదు:

వివిధరంగాల పరిస్థితిపై ఉథాంట్ నివేదిక

ఐరాస, నవంబరు 8

భారత పాకిస్తాన్ సరిహద్దు పొడవునా పాకిస్తాన్ సైనిక నిర్మాణాలను పటిష్ఠంచేస్తూ యుద్ధ ప్రయత్నాలను కొనసాగిస్తున్నది.

ఈ విషయాన్ని భారతదేశం భద్రతా సంఘానికి తెలియజేసింది.

భారత పాక్ సరిహద్దుల్లో పరిస్థితిని గురించి ఉథాంట్ భద్రతా సంఘానికి నివేదించారు.

ఐ. రా. స లోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ పార్థసారథి ఐ. రా. స ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు పంపిన లేఖలో పాకిస్తాన్ అక్టోబరు 31 నుంచి నవంబరు 3 వ తేదీ వరకూ భారత [illegible] 21 సార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించినట్లుగా తెలిపారు.

గుర్దాస్, కెరాన్, తిత్వాల్, పూంచ్, మెంథార్, నౌషిరా లాహోర్ రంగాలలో పాక్ సైనికులు భారత స్థావరాలపై దాడులు జరపడం, కందకాలు త్రవ్వడం, ఇతర సైనిక నిర్మాణాలను పటిష్టం చేసుకుంటూ పోవడం ఈ యుద్ధ విరమణ ఉల్లంఘనలలో భాగమని శ్రీ పార్థసారథి తన లేఖలో పేర్కొన్నారు.

ఖాంధా గ్రామంపై పాక్ విమానాల కాల్పులు

రాజస్థాన్‌లోని ఖాంధా గ్రామంపై పాక్ విమానాలు అక్టోబరు 13 వ తేదీన కాల్పులు జరిపాయన్న భారత ఫిర్యాదును ఐరాస సైనిక పరిశీలకులు ధ్రువీకరించారు.

భారత పాక్ సరిహద్దుల్లో యుద్ధ విరమణ ఉల్లంఘనలను గురించి ఈ పరిశీలకులు అందజేసిన నివేదికను ఈనెల ఆరవ తేదీన ఉథాంట్ భద్రతా సంఘానికి అందజేశారు. ఈ నివేదికను నేటివరకు ఇక్కడ వెల్లడించారు.

భారత ఫిర్యాదును పురస్కరించుకొని అక్టోబరు 14 వ తేదీన ఐరాస సైనిక పరిశీలకులు ఖాంధాగ్రామాన్ని సందర్శించి దర్యాప్తు సాగించినట్లు ఈనివేదిక పేర్కొన్నది. పాకిస్తాన్ యుద్ధ విరమణను తీవ్రంగా ఉల్లంఘించిన ఈ ఘటనను నివేదించడంలో జరిగిన జాప్యానికి కారణమేమిటో ఈ నివేదికలో పేర్కొనలేదు.

పాక్ కోర్కెపై భారత పాక్ యుద్ధవిరమణను పరిశీలించడానికి భద్రతాసంఘం సమావేశమైన సందర్భంలో, ప్రతి సమావేశంలోనూ ఉథాంట్ నివేదిక సమర్పిస్తూనే ఉన్నప్పటికీ వాటిలో ఖాంధాగ్రామంపైపాక్ విమానాల కాల్పులను ప్రస్తావించలేదు. దీనిని గురించి భారత పత్రికా విలేకరులు గత రెండు వారాలుగా ఐరాస సమాచార కార్యాలయాన్ని అనేక పర్యాయాలు అడిగారు.

ఈ గ్రామంపై పాక్ జరిపిన విమాన కాల్పులకు సంబంధించిన ప్రత్యక్ష సాక్ష్యం ఐరాస పరిశీలకులకు లభించిందని, పాక్ కాల్పుల మూలంగా నాలుగు బావులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, మరో రెండు పాక్షికంగా దెబ్బతిన్నాయనీ, ధ్వంసమైన సామగ్రి వివిధ తరగతులుగా నిర్ధారింపబడ్డాయని, ఒక సైకిలు [illegible], తుపాకీగోళాల చీలికలూ వెళ్ళిన రంధ్రాలు, పెద్ద తోటాలు కనిపించాయని ఈ నివేదిక పేర్కొన్నది.

నాలుగు పాక్ అమెరికా శాబర్ జెట్ విమానాలు లేదా స్టార్ ఫైటర్ విమానాలు అక్టోబరు 13 వ తేదీన నాలుగుసార్లు ఈప్రాంతంపై ఎగిరి ఉత్తరం నుండి నాలుగుసార్లు, తూర్పు నుంచి రెండుసార్లు దాడిచేసి అనంతరం ఆగ్నేయదిశగా వెళ్ళిపోయాయని భారత సైనికాధికారి చెప్పారని ఐ.రా.స పరిశీలకులు తమ నివేదికలో పేర్కొన్నారు. పాక్ విమానాలు సాగించిన ఈ కాల్పులలో ఒక భారత సైనికుడు మరణించాడు, మరో ఇద్దరు గాయపడ్డారు.

ఈ విమానాలు పాకిస్తాన్‌వేనని, ఇవి ఒకవైపున పాకిస్తాన్ గుర్తులను, మరొకవైపున భారతీయ గుర్తులను ధరించుకొని వచ్చాయన్న విషయంలో ఇంకా దర్యాప్తు సాగుతున్నదని ఈ పరిశీలకులు పేర్కొన్నారు.

రంగాల వారీ సమాచారం

ఉథాంట్ నివేదికలో రంగాలవారీగా ఈ క్రింది సమాచారం పేర్కొనబడింది.

డోమెల్ టాంగ్ధర్: పాక్ సైనికులు ఈ రంగంలో అక్టోబరు 28, 29 తేదీలలో రేడియో నాలుగున్నర మైళ్ళదూరంలో ఉన్న భారత స్థావరంపై కాల్పులు జరిపారు.

టాంగ్ధర్‌వద్ద అక్టోబరు 22, 23 తేదీలలో పాక్ సైనికులు బంకర్లు నిర్మించారు. ఇదే ప్రాంతంలోని మరొక భారత స్థావరంపైపాక్ సైనికులు ఫిరంగులతో కాల్పులు జరిపారు.

సెప్టెంబరు 24, 30 తేదీల మధ్య 30 మంది భారతీయులు టాంగ్ధర్ సైనికులు తమ స్థావరాలను పటిష్టం చేసుకున్నారు.

కొమెల్ ఉరి : ఉరీకి పశ్చిమంగా 9 మైళ్ళ దూరంలో అక్టోబరు 25 వ తేదీన పాక్ సైనికులు బంకర్లు నిర్మించారు.

ఉరీకి పశ్చిమంగా 7 మైళ్ళ దూరంలో నవంబరు 2 వ తేదీన భారత సైనికులు ఒక కొత్త స్థావరాన్ని స్థాపించారు.

రావల్‌కోట్ - పూంచ్ : - పూంచ్‌కి పశ్చిమ - నైరుతిగా 8 మైళ్ళదూరంలోవున్న భారతీయ స్థావరంపై పాక్ శతఘ్నిదళం రెండు రౌండ్లు కాల్పులు జరిపింది. ఈనెల 2, 3 వ తేదీ రాత్రులలో పాక్ శతఘ్నిదళం మూడు భారతీయ స్థావరాలపై కాల్పులు సాగించింది. ఈనెల 3వ తేదీన పాక్ సైనికులు మరొకస్థావరంపైకూడాకాల్పులు సాగించారు. పూంచ్‌కి పశ్చిమంగా 3 మైళ్ళ దూరంలో వున్న యుద్ధ విరమణ రేఖ ప్రాంతంలో పాక్ సైనికులు బంకర్లు నిర్మించారు.

ఈనెల 2, 4 తేదీలలో హజీపీర్ పూంచ్ రోడ్డు పడమర ప్రాంతంలో భారత శతఘ్ని దళం కాల్పులు జరిపిన ఫలితంగా ముగ్గురు పౌరులు గాయపడినట్లు ఈ నివేదిక పేర్కొన్నది.

కోట్లీ-గలూటి : గలూటి సమీపంలోని మూడు భారతీయ స్థావరాలపై అక్టోబరు 30 వ తేదీన పాక్ శతఘ్నిదళం కాల్పులు సాగించింది. దాల్యాపికి దక్షిణంగా, పశ్చిమంగా వున్న భారతీయ స్థావరాలపై పాక్ శతఘ్నిదళం అక్టోబరు 30 వ తేదీన మూడు అంగుళాల మోర్టార్లతోనూ, ఫిరంగులతోను కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఉభయ పక్షాల వారు కాల్పులు జరుపుకున్నాయని ఈ నివేదిక పేర్కొన్నది.

ఈనెల 2 వ తేదీన జరిగిన మరొక సంఘటనలో భారత సైనికులు పాక్ ఆక్రమిత ప్రాంతాలపై 120 మిల్లీమీటర్ల మోర్టార్లతో కాల్పులు జరిపారు.

మెంథార్ : మెంథార్ రంగంలో అనేక సంఘటనలు జరిగాయని, వీటిలో రెండుసార్లు పాక్ సైనికులు, నాలుగు సార్లు భారత సైనికులు కాల్పులు జరిపారని ఈ నివేదిక పేర్కొన్నది.

కోట్లీ-నౌషెరా : నౌషెరా సమీపంలోని మూడు భారతీయ స్థావరాలపై పాక్ సైనికులు అక్టోబరు 30 వ తేదీ కాల్పులు జరిపారని ఐ. రా. స. సైనిక పరిశీలకులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా భారతీయ సైనికులు కూడా కాల్పులు జరిపారని, ముందుగా ఎవరు కాల్పులు ప్రారంభించింది నిర్ధారించడం సాధ్యం కాలేదని ఐ.రా.స పరిశీలకులు పేర్కొన్నారు.

భింబర్ - అఖ్నూర్ : జౌరియన్‌కు ఉత్తరంగా 7½ మైళ్ళ దూరంలో వున్న పాక్ ఆక్రమిత ప్రాంతంపై అక్టోబరు 22 వ తేదీన భారతీయ సైనికులు కాల్పులు సాగించారు.

మందు పాతరలు

సియాల్‌కోట - జమ్మూ : అల్లాహ్ సమీపంలో యుద్ధవిరమణ స్థావరాల అగ్రభాగాన పాక్ సైనికులు మందు పాతరలు పాతారు. దీని ఫలితంగా అక్టోబరు 27, 28 తేదీ రాత్రి కాల్పులు జరిగాయి. అయితే ఈ కాల్పులు ముందు ఎవరు ప్రారంభించారో నిర్ధారించడం సాధ్యం కాలేదట.

లాహోర్ - ఖాసా - నార్వా రంగం : ఖాల్రా ప్రాంతంలో పాక్ సైనికులు [illegible] ఆయుధాలతో కాల్పులు జరిపారు. [illegible] ప్రాంతాలలో ఈనెల 3 వ తేదీ నుంచి నాలుగవ తేదీ వరకూ పాక్ సైనికులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో పాక్ సైనికులు ఇద్దరు మరణించారు. ఆరుగురు గాయపడ్డారు, భారత సైనికులు ఒకరు మరణించారు, ఒకరు గాయపడ్డారు.

భారత సైనికులు ఈ విషయాన్ని వెంటనే ఐ. రా. స సైనిక పరిశీలకులకు అందజేసి, పాక్ సైనికులు [illegible] ఫలితంగా జరుగుతున్న తమ అగ్రశ్రేణి స్థావరాలను ఖాళీ చేసేందుకు [illegible] చెప్పారు.

ఏప్‌కొలైట్ సింథెటిక్ ఎనామెల్

- అతి త్వరగా ఆరునది
- ఎక్కువ ఉపరితలానికి ఎక్కువగా పని చేయునది
- వివిధ రకముల గాఢమైన మరియు లేత రంగులలో లభించును

ఏ ఉపరితలానికైనా పెయింటు వేయుటకు కావలసినది

ఏషియన్ పెయింట్స్

Nivyas AP. 1926 CTEL

విశాలాంధ్ర

పాలకవర్గ భ్రమలు: ప్రజల కర్తవ్యం

భిక్షవచ్చినా తోటపై మరులు త్వరగా చావదు. సామ్రాజ్యవాదుల నుండి "సహాయం" ఆగిపోయినా విజయపాత్రతో వెళ్ళిన తమ ప్రతినిధులనువారు ఛీకొట్టి పంపినా భారతప్రభుత్వం మాత్రం ఆ "సహాయం" కోసం ఎదురు తెన్నులు చూడటం మానలేకుండా వున్నది.

షరతులు లేకుండా అమెరికానుండి గోధుమల దిగుమతికి దీర్ఘకాలిక ఒప్పందం కుదరగలదని తాను ఆశిస్తున్నట్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న రాజ్యసభలో చెప్పారు. కాశ్మీరు విషయంలో భారత దేశంపై వత్తిడి తేవడానికి పి. యల్. 480 పథకాన్ని ఒకసాధనంగా వినియోగిస్తున్నమాట నిజం కాదన్నారు. మన వ్యవసాయాభివృద్ధి పథకాలు తమ పరిశీలనకు పంపాలని అమెరికా కోరడం మన మేలుకొరకే నన్నారు.

అలా అయితే, భారత పాక్ ఘర్షణలు ప్రారంభమయ్యే వరకు దీర్ఘకాలిక ఒప్పందంపై అమెరికా నుండి వస్తున్న గోధుమ సరఫరాలు అమాంతంగా నెలవారీ ముష్టిగా ఎందుకు మారినట్లు? ప్రధాని శాస్త్రి మొదలుకొని ప్రతి పాలకవర్గ ప్రతినిధీ "తిండికై విదేశీ ధాన్యంపై ఆధారపడే దుస్థితి తొలగాలని" ఆ విషయం హఠాత్తుగా ఇప్పుడే తమకు తట్టినట్లు గగ్గోలు పెట్టడమెందుకు?

శ్రీ పాటిల్ లండన్‌లో పత్రికల వారితో మాటాడుతూ, ప్రధాని శాస్త్రి అమెరికాకు వెళ్ళిన తరువాతనే పి. యల్. 480 క్రింద దీర్ఘకాలిక ఒప్పందాలు జరిగే అవకాశముందని చెప్పడమెందుకు?

"షరతులు లేకుండా దీర్ఘకాలిక ఒప్పందాలు" అని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొనటంలోనే ఈ ఒప్పందాలకు అమెరికా కొన్ని షరతులు పెడుతున్నదని ఆయన పరోక్షంగా అంగీకరిస్తుండగా, అలాంటిదేమీ లేదని బుకాయించడం అమెరికాపై భారత ప్రభుత్వానికిగల మమకారానికి తార్కాణం తప్ప వేరుకాదు.

'అతనికన్న ఘనుడు ఆచంట మల్లన్న' అన్నట్లు ఈ విషయంలో శ్రీ సుబ్రహ్మణ్యం కన్నా పాటిల్ మిన్న.

అందువల్లనే గోధుమ సరఫరాపై దీర్ఘకాలిక ఒప్పందాలకు అమెరికా నిరాకరించడంవల్ల భారతదేశంలో ఆహారధాన్యాల ధరలు పెరిగినమాట నిజమే అయినా, ఆ విషయాన్ని అమెరికా ప్రభుత్వం ముందుగా ఊహించలేకపోయిందని ఆయన అమెరికాకు వకాలాపుచ్చుకొని మాటాడుతున్నారు.

అమెరికాతో వియ్యం వదలుకోవడానికి మనస్కరించనందువలనే ప్రధాని శాస్త్రి, తనకు అమెరికా అధ్యక్షుడు చేసిన అవమానాన్ని కూడా దిగమింగి, తన సొంత ప్రతినిధిగా శ్రీ పాటిల్‌ను అమెరికాకు పంపారు. తన అమెరికా యాత్రను గురించి పునరాలోచనలో పడ్డారు.

ఆహార ఒప్పందాలే కాదు, నాల్గవ ప్రణాళికకు ఇచ్చే సహాయం విషయంలో కూడా అమెరికా లోగడ చేసిన వాగ్దానాలను ఉపసంహరించుకొన్నది. భారత ప్రభుత్వ ప్రతినిధిగా వెళ్ళిన శ్రీ భూతలింగం వట్టిచేతులతో తిరిగి వచ్చారు. తాను వాగ్దానం చేసిన సహాయం నిరాకరించడమే కాక తనచెప్పుచేతలలోవున్న జపానుపై కూడా ఒత్తిడి తెచ్చి అది భారతదేశానికి సహాయపడకుండా చేస్తున్నదని రూఢియైన వార్తలందుతున్నాయి. రక్షణ సామగ్రి విషయంలో ఇదివరకే జరిగిన వ్యాపార ఒప్పందాలను కూడా ఖాతరు చేయకుండా భారతదేశానికి అమెరికా బ్రిటనులు తమ తమదేశాల నుండి ఆయుధ సరఫరాలన్నిటిపైన నిషేధం విధించాయి.

వ్రాతమూలకంగావున్న ఒప్పందాలనే ఇలా బుట్టదాఖలు చేస్తున్నప్పటికీ, వారు మనకు అనుకూలంగా అన్న ఏ చిన్నమాటనైనా సరే వరప్రసాదంగా, వారి మహదౌదార్యానికి మచ్చుతునకగా, శిలాశాసనంగా మన ప్రభుత్వాధినేతలు చిత్రించడం చూస్తే జాలివేస్తుంది.

పాకిస్తాన్‌కు సైనిక సహాయం క్రింద ఎటి ఆయుధాలను సరఫరా చేయరాదని ఉత్తర అట్లాంటిక్ ఆగ్నేయాసియా, సెంటో సైనిక కూటములలోని తన మిత్ర దేశాలను కోరినట్లు భారత ప్రభుత్వానికి అమెరికా అభయం ఇచ్చిందని శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న లోకసభలో గొప్పగా చెప్పుకొన్నారు.

అమెరికా చిత్తశుద్ధితోనే ఈ హామీ ఇచ్చిందని భారతప్రభుత్వం నమ్ముతూ వుంటే, పాకిస్తాన్ సైన్యాలు ప్రయోగించిన అమెరికా ఆయుధాలకు బలియైన మన వీరయోధులకు మహాపచారం చేస్తున్నది.

భారతదేశ ప్రజానీకంలో వ్యాపించిన అమెరికా వ్యతిరేకతను గమనించి జాన్‌సన్ అమెరికా ఆయుధాలను ప్రత్యక్షంగాకాక, సైనిక కూటాల్లోని తన మిత్రదేశాలద్వారా పాకిస్తాన్‌కు అందజేస్తున్న విషయం జగద్విదితం. తాము ఇలాంటి పనిచేయడం లేదని పశ్చిమజర్మనీ ఒకవైపు మనకు హామీ ఇస్తూ మరోవైపు పాకిస్తాన్‌కు ఆయుధాలు ఎగుమతి చేస్తున్న విషయం బయటికి పొక్కింది. యుద్ధంలో తను పొందిన నష్టాలను ఈ విధంగా భర్తీచేసుకుంటున్నది కనుకనే పాకిస్తాన్ నియంత యుద్ధోన్మాదం తగ్గలేదు.

వాస్తవం ఇలా వుండగా అమెరికా హామీలను శ్రీ స్వరణ్‌సింగ్ గోరంతలు కొండంతలు చేసి చెప్పడం అమెరికాపై చావని మమకారం కాక మరేమిటి?

ఈ విషయంలోకూడా శ్రీ పాటిల్ మరొక అడుగు ముందుకు వేశారు. "భారతదేశానికి అమెరికా ఆయుధ సహాయం నిలిపివేసినా పరవాలేదు, తిరిగి పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం కొనసాగించక పోతేచాలు. మేము బాధపడం" అన్నారు. పాకిస్తాన్‌కు ఇకముందు అమెరికా ఆయుధాల సరఫరా చేయబోదని తాను జరిపినచర్చల అనంతరం తనకు నమ్మకమేర్పడినట్లు చెప్పారు.

వీటన్నిటినిబట్టి తేలేదేమంటే మన పాలకవర్గానికి అమెరికాపై వున్న భ్రమలు వదలలేదు. ఇక్కడి గుత్తపెట్టుబడిదారీ వర్గానికి, సామ్రాజ్యవాదులకు మధ్యగల రక్తసంబంధాన్నిబట్టి ఇలాంటి భ్రమలు ప్రభుత్వానికి వుండటం సహజం. సమస్య అది కాదు. ప్రభుత్వాధినేతలు ఉద్దేశపూర్వకంగానే ఈ భ్రమలను ప్రజలలో వ్యాపింప జేయడానికి శతధా ప్రయత్నిస్తున్నారనేదే ప్రస్తుతాంశం.

భారత పాకిస్తాన్ ఘర్షణ ఫలితంగా నేడు భారత ప్రజానీకంలో అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదులపట్ల మునుపెన్నడూ లేనంత తీవ్ర వ్యతిరేకభావం వ్యాపించింది.

అమెరికా బ్రిటిష్ దౌత్యకార్యాలయాలముందు జరిగిన ప్రదర్శనలలో "క్విట్ కామన్‌వెల్తు" అనే జాతీయనినాదంలో వ్యక్తమౌతున్న సామ్రాజ్యవాద వ్యతిరేకతను తగ్గించడానికి పనిగట్టుకొని ప్రభుత్వాధినేతలు ప్రయత్నిస్తున్నారు. యుద్ధవిరమణవల్ల ఏర్పడిన సదవకాశాన్ని దేశాన్ని అన్ని విధాలా స్వయం పోషకంగా చేయటానికి కాక మళ్ళీ సామ్రాజ్యవాదులతో తమ పాత సంబంధాల పునరుద్ధరణకు దుర్వినియోగం చేస్తున్నారు.

కాబట్టి ప్రజలు అప్రమత్తులై వుండటం అవసరం. ప్రభుత్వంలో తలఎత్తిన ఈ ధోరణిని అరికట్టడానికి దేశంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులన్నీ ఐక్యంగా పోరాడటం తక్షణ కర్తవ్యం.

విశాఖ జిల్లాలో నీలం రాజశేఖరరెడ్డిగారి పర్యటన

ఈనెల 12-16 తేదీల్లో

విశాఖపట్టణం, నవంబరు 9

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డిగారి విశాఖజిల్లా పర్యటన కార్యక్రమం యీ దిగువ విధంగా నిర్ణయించబడిందని జిల్లా కమ్యూనిస్టు సమితికార్యదర్శి కా॥ వై. విజయకుమార్‌గారు తెలుపుతున్నారు.

12 నవంబరు	సా॥	నర్సీపట్నంలో బహిరంగసభ
13 ,,	సా॥	చిట్టివలస బహిరంగసభ
14 ,,	ఉ॥	విశాఖపట్నంలో పార్టీ జనరల్‌బాడీ
14 ,,	సా॥	అనకాపల్లిలో బహిరంగసభ
15 ,,	ఉ॥	అనకాపల్లి పార్టీ జనరల్‌బాడీ
15 ,,	సా॥	కొత్తవలసలో బహిరంగసభ
16 ,,	సా॥	విజయనగరంలో బహిరంగసభ

సామ్రాజ్యవాదవ్యతిరేకోద్యమంలో మీ రెందుకు పాల్గొనటంలేదు?

మార్క్సిస్టు-కమ్యూనిస్టులకు సూటి ప్రశ్న

గన్నవరం సభలో రాజశేఖరరెడ్డి, దాసరి నాగభూషణరావుగార్ల ప్రసంగాలు

గన్నవరం, నవంబరు 8

ప్రస్తుత భారత - పాక్ పోరాట సందర్భంగా దేశంలో ప్రస్ఫుటంగా వ్యక్తమైన సామ్రాజ్యవాద వ్యతిరేకతను ఉపయోగించుకొని, బ్రిటిషు కామన్వెల్తునుండి భారతదేశం విడివడేందుకు, బ్రిటిషు సామ్రాజ్యవాదులకు చెందిన నూనె కంపెనీలను, తేయాకు తోటలను, ఇతర పరిశ్రమలను జాతీయం చేయమని ప్రభుత్వంపై వత్తిడి తీసుకొని వచ్చేందుకు, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా బలీయమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించేందుకు మీరెందుకు సహకరించరు? అని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు నేటి రాత్రి గన్నవరంలో ఏర్పాటుచేయబడిన బహిరంగసభలో 'దేశ రక్షణ - కమ్యూనిస్టుపార్టీ వైఖరి' అనే అంశాన్ని వివరిస్తూ మార్క్సిస్టు కమ్యూనిస్టులను సూటిగా ప్రశ్నించారు

నేటిరాత్రి ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు శ్రీ కాట్రగడ్డ పెదవెంకట్రాముడు అధ్యక్షత వహించారు.

శ్రీ నీలం రాజశేఖర రెడ్డి ప్రసంగిస్తూ ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదులు అధునిక ఆయుధాలను పాకిస్తాన్‌కు ఉచితంగా ఇచ్చి భారత దేశంపై దాడికి పురికొల్పారని వివరించారు.

మన సైన్యాల ఆయుధాలకన్నా పాక్ దళాల ఆయుధాలు ఎంతో అధునికమైన శక్తివంతమైనవి అయినప్పటికీ భారత సైనికులు వీరోచితంగా పోరాడి పాక్ దురాక్రమణను [illegible] త్రిప్పి కొట్ట గలిగారని, తత్ఫలితంగా భారత ప్రజల్లో, సైన్యంలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు.

అమెరికా నంగనాచి కబుర్లు

కమ్యూనిస్టు రాజ్యాలైన సోవియట్, చైనాలకు వ్యతిరేకంగా మాత్రమే పాకిస్తాన్‌కు తాము ఆయుధాల నిచ్చామంటూ అమెరికా నంగనాచి కబుర్లు చెబుతున్నది. ఇది వాస్తవంకాదు, అమెరికా ఇచ్చిన పాటన్ టాంకులు అటు చైనా మీదగాని, రష్యామీదగాని, ప్రయోగించడం సాధ్యంకాదు. ఎందుకంటే ఆ దేశాల మీదకు వెళ్ళాలంటే ఎత్తయిన పర్వతాలను అధిగమించాలి. అందుకు ఈ పాటన్ టాంకులు పనికిరావు. అందువల్ల అమెరికా పాకిస్తాన్‌కు ఇచ్చిన పాటన్ టాంకులుగాని, ఇతర అధునిక ఆయుధాలుగాని, భారత దేశంమీదకు పురికొల్పేందుకే ఇచ్చినట్లు స్పష్టమౌతున్నది.

అంతేకాదు, పాక్ ప్రభుత్వం భారత సరిహద్దుకు సమీపంగా ఇచ్ఛోగిల్ కాల్వను నిర్మించింది. ఈ కాల్వక్రింద భారత దేశం వైపు వచ్చే భూగర్భ రహదారి మార్గాలను నిర్మించింది. ఇదంతా అమెరికా సహాయంతోనే జరిగింది. ఈ చర్యలన్నింటినీ చూచినప్పుడు అమెరికా పాకిస్తాన్‌కు చేసిన ఆయుధసహాయం భారత దేశానికి వ్యతిరేకంగానే ఇవ్వబడిందని తేటతెల్లమౌతుంది.

పాక్‌కు ఆయుధసహాయాన్ని పరోక్షంగా కొనసాగిస్తున్న అమెరికా

భారత - పాక్ ఘర్షణల ఫలితంగా ఉభయ దేశాలకూ ఆయుధసహాయాన్ని నిలిపివేశామని అమెరికా సామ్రాజ్యవాదులు చెప్తున్నారు. భారత దేశానికి ఆయుధ సహాయాన్ని ఆపివేశారు. కాని పాకిస్తాన్‌కు చేసే ఆయుధ సహాయం మాటేమిటి? ప్రత్యక్ష ఆయుధ సహాయాన్ని మానివేసిన టర్కీ, ఇరాన్‌ల ద్వారా ఇప్పటికీ అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాదులు పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని ఇస్తూనే వున్నారు. అమెరికా సైనిక నిపుణులు పాక్ సైనికులకు తర్ఫీదు నిస్తూనేవున్నారు. ఈ విధంగా ఆంగ్లో అమెరికా సామ్రాజ్యవాదులు కపటనాటక మాడుతున్నారు.

ఆపదలో ఆదుకున్న సోవియట్ రష్యా

ఆపదలో భారతదేశాన్ని ఆదుకొని, నిజమైన మిత్రదేశంగా నిరూపించుకున్నది సోవియట్ రష్యా. సోవియట్ ఇచ్చిన మిగ్ విమానాలతో పాక్ దురాక్రమణదారుల దాడిని రంగంలో అరికట్టగలిగాం. అంతేగాకుండా భారతదేశంలో మిగ్ విమానాలను ఉత్పత్తి చేసేందుకు కావలసిన సహాయ సహకారాలను సోవియట్ రష్యా అందజేస్తున్నది.

మతసామరస్యం

పాక్ దురాక్రమణను విజయవంతంగా ప్రతిఘటించ గలిగామంటే దేశంలో అది వ్యక్తమైన మత సామరస్యం, కారణమనేది మనం విస్మరించరాదు. యుద్ధరంగంలో మహమ్మదీయులు, క్రైస్తవులు, హిందువులు అందరూ ధైర్యసాహసాలను ప్రదర్శించారు. ఇప్పుడు జనసంఘం వంటివారు మన దేశం హిందువుల రాజ్యమని కేకలువేయటం అంటే మతోన్మాదంతో కన్నుమూసుక పోయి చేసే దేశద్రోహమే అవుతుంది. దేశంలోని ప్రతివారు, హిందువైనా, ముస్లిమైనా క్రైస్తవుడైనా, తాను భారతీయుడననే భావంతో దేశాన్ని రక్షించేందుకు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని మనం విస్మరించరాదు అని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

విదేశీ నూనెకంపెనీల జాతీయకరణ ఆవశ్యకత

మన దేశంలో అత్యంత కీలకస్థానం నూనె పరిశ్రమలు దాదాపు సామ్రాజ్యవాదుల హస్తగతమైవుంది. దేశ రక్షణలో నూనె పరిశ్రమ అధిక ప్రాముఖ్యత కల్గివుంటుంది. నూనె విషయంలో భారతదేశం స్వయంపోషకంకాకుండా ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు కుట్రలు పన్నుతూ వచ్చారు. భారతదేశంలో నూనె గనులు లేవని చెప్తుతూ వచ్చారు బ్రిటన్ వారు. కాని సోవియట్ సాంకేతిక నిపుణుల సహాయంతో మన దేశంలో సమృద్ధిగా నూనె గనులున్నాయనే విషయం బయటపడింది. సోవియట్‌రష్యా, రుమేనియా మన దేశంలో నూనె పరిశ్రమలను నెలకొల్పాయి. తద్వారా దేశాభివృద్ధికి, నూనె విషయంలో స్వయం సమృద్ధికి తోడ్పడుతున్నాయి.

ఇటీవల భారత - పాక్ యుద్ధంలో పెట్రోలు కరువుచేసి, భారతదేశ రక్తపాటవాన్ని వెన్నుపోటు పొడిచేందుకు బ్రిటన్ సామ్రాజ్యవాదులు కుట్రలు చేశారు. సోవియట్ రష్యా ముడినూనెను మనకు ఇచ్చినా దానిని శుద్ధి చేయ నిరాకరించి పంపిణీ చేయటానికి అడ్డుతగిలి, కృత్రిమంగా కిరసనాయిలు కరువును సృష్టించి భారత ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు.

ఇందుకనే చాలాకాలం నుండి బ్రిటిష్ అమెరికా నూనెకంపెనీలను జాతీయం చేయాలని కమ్యూనిస్టుపార్టీ డిమాండుచేస్తూ వస్తున్నది. కనుక అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యుదయ కాముక ప్రజలను సమీకరించి, బ్రిటిష్ అమెరికా నూనెకంపెనీలను, ఇతర సంస్థలను జాతీయం చేయాలని ప్రభుత్వంపై వత్తిడి తీసికొనివచ్చేందుకు పటిష్టమైన ఉద్యమాన్ని నిర్మించాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది.

జలాంతర్గాములను మనదేశానికిచ్చి మన రక్షణ పాటవాన్ని పెంపొందించేందుకు బ్రిటన్ నిరాకరించింది. మన మిత్రదేశమైన సోవియట్ రష్యా మనకు అవసరమైన సబ్‌మెరైన్లు నిచ్చి సహాయపడింది.

మన వ్యవసాయాభివృద్ధికి ఆటంకమైన అమెరికా గోధుమలు

మనదేశంలోని ఆహార కొరతను భర్తీ చేసేందుకు మన కాంగ్రెసు నాయకులు జోలె పట్టుకొని అమెరికా, రష్యన్లకు వెళుతున్నారు. అమెరికా తనకు పనికిరాని గోధుమలను మన మొఖాన కొట్టి మనపై పెత్తనం చెలాయించాలని చూస్తున్నది. అమెరికా చేసే గోధుమల సాయం వల్లనే మన దేశ వ్యవసాయం అభివృద్ధి చెందలేదని ఇటీవల మన ప్రభుత్వ నాయకులు వ్యవసాయ శాస్త్రజ్ఞులు చెపుతూ వున్నారు.

ఇప్పుడు అమెరికా ఆహార ధాన్యాల సహాయాన్ని నిలిపివేసి, మళ్ళీ బెదిరిస్తున్నది. దీర్ఘకాలిక ప్రాతిపదికపై గోధుమలను సరఫరా చేయటానికి నిరాకరించింది. నెలవారీగా మాత్రమే సహాయం చేస్తానని చెప్తున్నది. ఈ [illegible] కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు కట్టబెట్టేందుకు భారతదేశంపై తీవ్రమైన వత్తిడి తెచ్చి మెడలు విరిచేందుకు ప్రయత్నిస్తున్నది.

అందుకనే కమ్యూనిస్టుపార్టీ మొదటినుండి దేశంలోని బంజరును పేదలకు పంచాలని, భూసంస్కరణలను అమలుజరపాలని, రైతులకు అవసరమైన ఋణాలను, ఎరువులను ఇచ్చి అధికాహారోత్పత్తికి సహాయపడాలని డిమాండ్ చేస్తున్నది. రైతులకు సక్రమంగా ఋణాలు అందించే బ్యాంకులను జాతీయం చేయవలసి వుంటుంది. కనుక, ప్రభుత్వం ధాన్యం కోసం అమెరికా మీదకాని, మరే దేశంమీదకాని ఆధారపడకుండా వుండాలంటే దేశంలో ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలంటే బ్యాంకుల జాతీయకరణ అవసరం, ఇందుకు అన్నిపార్టీల ప్రజలు కమ్యూనిస్టుపార్టీతో కలిసి పనిచేయాలని శ్రీ నీలం రాజశేఖరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మార్క్సిస్టు - కమ్యూనిస్టు పార్టీ వైఖరి

పాక్-చైనాలతో భారతదేశం వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పదేపదే మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రకటనచేస్తున్నారు, [illegible]. చైనా-పాక్ దేశాలు శాంతియుతంగా వివాదాలను పరిష్కరించుకోటానికి నిరాకరిస్తున్నది ఆదేశాలే. అటువంటప్పుడు మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆ దేశాలకు తమ విజ్ఞప్తిని చేయవలసివుంది. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు తమ ప్రకటనలద్వారా భారత దేశమే చైనా - పాక్ దేశాలపై దురాక్రమణ సల్పుతున్నదనే తప్పుడు అభిప్రాయాన్ని మాత్రమే కల్గిస్తుంది. గతంలో చైనా ఒక సారి భారతదేశంపై దాడి సల్పింది. తిరిగి భారత - పాక్ యుద్ధం సంవత్సరంలో అనవసరంగా దౌర్జన్యం కల్పించుకొని అల్టిమేటం ఇచ్చింది, కొలంబో రాజ్యాల రాజీ ప్రతిపాదనను నిరాకరించింది.

పాకిస్తాన్‌కూడా సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోటానికి సమావేశం కావలసిందిగా సోవియట్ ప్రధానిచేసిన విజ్ఞప్తి నిరాకరించింది, యుద్ధవిరమణను ఇప్పటికి ఉల్లంఘిస్తున్నది. ఈ వాస్తవాలన్నింటినీ చూచినప్పుడు చైనా - పాక్ దేశాలు భారతదేశంలో సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి సిద్ధపడటంలేదని స్పష్టమౌతున్నది. ఇలాంటప్పుడు భారతదేశానికి మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ నాయకులు పదే పదే శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోమని విజ్ఞప్తులు చేయటంలో అర్థమేమిటి?

ఇప్పటికైనా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, వారి వెనుక వున్న ప్రజలు వాస్తవాలను జాగ్రత్తగా పరిశీలించి దేశంలో వ్యక్తమౌతున్న సామ్రాజ్య వ్యతిరేకతను ఉపయోగించుకొని బలీయమైనసామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించి దేశ రక్షణను సామ్రాజ్యవాదుల పలుకుబడి నుండి భారతదేశాన్ని తప్పించేందుకు కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని శ్రీ రాజశేఖర రెడ్డి అన్నారు.

శ్రీ దాసరి ప్రసంగం

తర్వాత కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణ రావు దేశ రక్షణ విషయంలో కమ్యూనిస్టు పార్టీ వైఖరిని వివరిస్తూ ఇలా అన్నారు:

'గత 18 సంవత్సరాలుగా కాంగ్రెసు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కమ్యూనిస్టు పార్టీ పోరాటం సల్పుతూ వుంది. రెండు సంవత్సరాల క్రితం పెద్ద ఎత్తున అదనపు శిస్తు చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించాం, ఇటీవలనే బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, కొల్హాపూర్‌లో తదితరప్రాంతాలలో అధిక ధరలకు వ్యతిరేకంగా, పెద్ద ఎత్తుననే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఉద్యమాలు నిర్మించబడ్డాయి.

సెప్టెంబరులో దేశవ్యాపితంగా పోరాటానికి సమాయత్తమౌతున్నది, ఈ సమయంలో ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రేరేపణతో అయూబ్‌ఖాన్ మనపై దాడిచేశాడు. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టుపార్టీ తీసుకోవలసిన వైఖరి ఏమిటి?

ఈ సందర్భంగా రెండురకాలైన వాదనలు వినవస్తున్నాయి.

మొదటి దేమిటంటే దేశ రక్షణ కార్యక్రమం అంతా తామే గుత్తకు తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు చేసే వాదన. అత్యవసర పరిస్థితి ఏర్పడింది కనుక సమ్మెలు చేయవద్దని, జీతాలు హెచ్చించమని కోరవద్దని, సభలు, సమావేశాలు జరపవద్దని, అవసరమయితే పస్తు వుండమని మహాశయులు చెపుతున్నారు. ఈ విధంగా దేశరక్షణపేరుతో ప్రజావ్యతిరేకవిధానాలను అమలు జరపేందుకు, పీడిత ప్రజల గొంతు నొక్కివేసేందుకు, పెట్టుబడిదారులకు అధిక లాభాలు సమకూర్చేందుకు యత్నిస్తున్నారు.

మరో వాదన ఏమిటంటే కాంగ్రెసు ప్రభుత్వం అమలులో వుంది గనుక దేశరక్షణ మనకవసరం లేదని, మనకు చేతకాని పనిని అయూబ్ చేస్తున్నందుకు సంతోషించాలని, దేశం పరాధీనమై పోయినా [illegible] వుండాలని కొందరు చెప్తున్నారు.

ఈ రెండు వాదనలు తప్పు అని కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నది. దేశం ప్రజలందరికీ చెందింది. కనుక దేశాన్ని ముందు రక్షించుకోవటం ముఖ్యం. తర్వాత అవసరమైన మార్పుల కోసం, కష్టజీవుల హక్కుల కోసం పోరాటం సల్పుదాం అని కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నది. దేశరక్షణ అనేది కాంగ్రెస్‌పార్టీ గుత్త సొమ్ము కాదు. కాంగ్రెస్‌పార్టీ ఒక్కటే దేశాన్నిరక్షించలేదు. ప్రజలు ఏమరుపాటు వహిస్తే దేశం పరాధీనమై పోతుంది. తిరిగి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అమెరికా సామ్రాజ్యవాదులు మనపై పెత్తనం చలాయిస్తారు. ఈ ప్రమాదాన్ని గుర్తించవలసిందిగా కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదని శ్రీ దాసరి వివరించారు.

రాజకీయ రంగంలో సాగుతున్న పోరాటం

పాక్ దురాక్రమణను సోవియట్ రష్యా చేసిన ఆర్థిక, సైనిక సహాయంతో విజయవంతంగా త్రిప్పికొట్టగలిగాం. అయితే దేశంలో తిరిగి రాజకీయ రంగంలో పోరాటం ప్రారంభమైంది.

ఏ ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులైతే భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు ధారాదత్తం చేసేందుకు కుట్రలు పన్నుతూ వచ్చారో వారి కాళ్ళవద్దకే తిరిగి భారతదేశాన్ని ఈడ్చాలని పాటిల్, కృష్ణమాచారి, విజయలక్ష్మీపండిట్ వంటివారు ప్రయత్నిస్తున్నారు. స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ రాజగోపాలాచారి ఇదే ప్రయత్నం చేస్తున్నారు.

దేశంలో ఆహారపరిస్థితి క్లిష్టంగావుంది. ఈ సంవత్సరం వర్షాలులేవు. పెద్ద ఎత్తున ఆహార సమస్యను ఎదుర్కొన్నందుకు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని అభివృద్ధి నిరోధక శక్తులు విజృంభించి దేశాన్ని సామ్రాజ్య వాదులకు తాకట్టు పెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ కుట్రదారుల కుతంత్రాలను భగ్నంచేసేందుకు ప్రజలను సమీకరించాలి.

సోవియట్ రష్యా మన దేశాన్ని అన్ని రంగాలలో స్వయంపోషకం కావించేందుకు అవసరమైన సహాయాన్ని చేసింది.

నూనె పరిశ్రమల విషయంలో నైతేనేమి, మిగ్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణంలో నైతేనేమి, కీలకమైన ఉక్కుపరిశ్రమ విషయంలోనే, విద్యుచ్ఛక్తి రంగంలోని సోవియట్ భారత దేశానికి అనేక సహాయాలుచేస్తున్నది.

కనుక ఈ వాస్తవ పరిస్థితుల అన్నింటిని అవగాహన చేసుకొని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభివృద్ధికాముకులు, అతివాద పార్టీల కార్యకర్తలు సోవియట్, ఇతర సోషలిస్టు దేశాల సహాయంతో భారత దేశం అన్ని రంగాలలో తన కాళ్ళపై తాను నిలబడే పరిస్థితి సాధించేందుకు, దేశంలోని సామ్రాజ్యవాద అనుకూల, గుత్తపెట్టుబడిదారీ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడేందుకు పాటిల్ వంటివారి కుతంత్రాలను భగ్నంచేసేందుకు విశాలప్రాతిపదికపై జాతీయ ఐక్యసంఘటనను నిర్మించేందుకు సమాయత్తం కావాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదని వివరిస్తూ శ్రీ దాసరి తన ప్రసంగాన్ని ముగించారు.

శ్రీ కోమూరి పున్నయ్య భాగవతార్ హరికథా గానంతో సభ ముగిసింది.

ఆంధ్ర యూనివర్సిటీ బి. కాం. పరీక్షలు

(పాత నిబంధనలు)

వాల్తేరు, నవంబరు 9

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1965 సెప్టెంబరులో జరిపిన బి. కాం. (ఓల్డ్ రెగ్యులేషన్స్) డిగ్రీ పరీక్షలో ఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు I ఇంగ్లీషు

ప్రథమ శ్రేణి. లేదు
ద్వితీయశ్రేణి : లేదు.
తృతీయశ్రేణి : 33 41 48 52 69 70 71 84 85 86 93.

పార్టు II హిందీ

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : లేదు.
తృతీయ శ్రేణి : 1 11 23 31 33 34 41 52 69 84 93 95.

పార్టు III

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : 55 69.
తృతీయ శ్రేణి : 1 11 12 18 19 23 24 25 33 34 36 37 38 43 50 52 61 70 76 78 83 85 89 90.

గ్రూపు-ఎ.

6 14 28 38 44 53 60 65 71 72 75 88.

గ్రూపు-బి.

3 7 8 10 16 17 20 21 28 29 40 47 54 66 80 84 86.

13 వ నెంబరు విద్యార్థి ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది

బి. ఎస్‌సి.

(పాత నిబంధనలు)

ఆంధ్ర విశ్వవిద్యాలయం 1965 సెప్టెంబరులో నిర్వహించిన బి. ఎస్‌సి (ఓల్డ్ రెగ్యులేషన్) డిగ్రీ పరీక్షలో ఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు I ఇంగ్లీషు

31 41.

పార్టు II-A మెయిన్ సబ్జెక్టు

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : లేదు.
తృతీయ శ్రేణి : 2 7 20 31 34 35.

6 వ నెంబరు విద్యార్థి ఫలితం తర్వాత ప్రకటించబడుతుంది.

పార్టు II బి సబ్సిడియరీ సబ్జెక్టు

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : లేదు.
తృతీయ శ్రేణి : 5 8 14 15 27 29 31 40 52 60

6 21 39 నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడతాయి.

'విశాలాంధ్ర' సాహిత్య వారోత్సవం - 5

బందరులో రు. 1,000 గ్రంథాలుఅమ్మడానికినిర్ణయం

తణుకు తాలూకాలో రు 1500 ఏలూరు తాలూకాలో రు 1,000 లు కోటా తీసుకున్నట్లు వార్త

విజయవాడ, నవంబరు 9

'విశాలాంధ్ర' సాహిత్య వారోత్సవంలో బందరులో పార్టీ కార్యకర్తలు రు 1000 లు సాహిత్యం అమ్మాలని నిర్ణయించి, ఇప్పటికప్పుడే మొదటి దఫా మూడు వందలు రూపాయలు విలువచేసే గ్రంథాలను విజయవాడనుంచి తీసుకెళ్ళారు.

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకాలో రు. 1500 సాహిత్యం, ఏలూరు తాలూకాలో రు. 1000 సాహిత్యం అమ్మడానికి పార్టీ కార్యకర్తలు నిర్ణయించుకొని, తదనుగుణమైన కార్యక్రమంతో కదులుతున్నట్లు వార్త.

విజయనగరంలో స్థానికపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో రు. 200 సాహిత్యం అమ్మాలని తీర్మానించారు.

సాహిత్య వారోత్సవం ప్రారంభమయ్యే నవంబరు 15 వ తేదీ సమీపిస్తున్నది రాష్ట్రమంతటా పార్టీ కార్యకర్తలు వెంటనే కదిలి, ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి పిలుపునందుకొని, ఈ సాహిత్య వారోత్సవాన్ని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము

ఈ సాహిత్య వారోత్సవానికి సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు 'విశాలాంధ్ర ప్రచురణాలయం' ఏలూరురోడ్డు విజయవాడ-2, చిరునామాకు పంపుతుండాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

బాల సాహిత్యం

తెలుగు పూలు	వార్ల చిరంజీవి	1-50
కీలుబొమ్మ	,,	1-50
బొమ్మల కథలు		0. 5
గమ్మత్తు బొమ్మలు		0.45
కానుక		0-30
మూడు ఎలుగులు		0-35
ఇదేం పెట్టె?		0.4
ఎవరు మ్యావ్ అన్నారు?		0.30
చుక్ గెక్ అన్నదమ్ములు	అర్కాడి గైదార్	1.25
మేక - మూడు మేకపిల్లలు		0.20
కొంటె కిష్టు	వివిధ రచయితలు	0-62
చిలక చదువు	వివిధ రచయితలు	0-62
పుట్టిన రోజు	పాపాయి	0-62
వనభోజనం	మధురాంతకం రాజారాం	1-60
[illegible]	పురాణం	0-50
గులాబీలు	అమర్ సుందర్	0-84
అందాల పాప	మధురాంతకం రాజారాం	0-62
[illegible]	తాళ్ళపూడి వెంకటరమణ	1-00
బుజ్జిగాడు	అద్దుమిల్లి	0-62
కొయ్యగుఱ్ఱం	రోహిణి	0-75
పరీక్ష	సోమంచి రామం	1-50
నాగులు	వివిధ రచయితలు	0-75

కావ్యాలు - కావ్య విమర్శలు

మహాప్రస్థానం	శ్రీశ్రీ	1.25
మూడు యాభయిలు	శ్రీశ్రీ	1-00
ప్రాచీన కావ్యమంజరి	గంటి జోగి సోమయాజి	1.50
ప్రజా వాఙ్మయము	చింతా దీక్షితులు	1.00
అంగారవలయం	కె. వి. రమణారెడ్డి	0.50
మలారెడ్డి గేయాలు		1.00
భారతీవారి సువర్ణ కవితా సంహిత	పుత్తలపట్టు శ్రీరాములురెడ్డి	3.50
జానపద గేయాలు	ఎల్లోరా	1.25
రచయితా - శిల్పము	ఇల్యా ఎహ్రెన్‌బర్గ్	0.75
కొత్తపాళీ	తాపీ ధర్మారావు	2.50
ఆంధ్ర సాహిత్య పునర్వికాసం	మద్దుకూరి చంద్రశేఖరరావు	0.75
గురజాడ వెలుగుజాడ	కె. వి. రమణారెడ్డి	3.00
,,	రెండు	4.00
అడుగుజాడ	గురజాడ	2.00
వజ్రాయుధం	సోమసుందర్	1.00
మెసపొటోమియా సాహిత్య సంగ్రహం	కృష్ణచైతన్య	1-50

పోస్టేజి అదనం ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.2.
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్

మంత్రి

(1 వ పేజీ తరువాయి)

ద్యులు చేసిన కమ్యూనిస్టు ఉపదేశాలను చైనా నాయకులు పూర్తిగా మరిచిపోయారనీ. సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేకించి ప్రక్కదేశాల ప్రజలతో ఎటువంటి సంబంధాలు ఏర్పరచుకోవాలో లెనిన్ మహాశయుడు చెప్పిన ఉపదేశాలనుకూడా వారు మరచిపోయారనీ ఆయన విమర్శించారు. చైనా నాయకత్వం జాత్యహంకారంతో నిండిపోయిందనీ, వారు యిటీవలచేస్తున్న ప్రతిచర్యా, ప్రత్యేకించి ఇటీవల ద్వితీయ ఆఫ్రో - ఆసియా దేశాల మహాసభ జరగకుండా చేయడానికి అనుసరించిన విచ్ఛిన్నకరచర్యలు ఆఫ్రో - ఆసియా దేశాల సంఘీభావాన్ని, శాంతిని విచ్ఛిన్నం చేసి సామ్రాజ్యవాదులకు మాత్రమే ప్రత్యక్షంగా తోడ్పడుతున్నాయని ఆయన విమర్శించారు.

చైనాకు అడ్డుగలశక్తి సోషలిస్టు శిబిరమే

అమెరికాకు [illegible] చైనా తయారైందనీ. ఆ దురాక్రమణ చైనా [illegible] అమెరికాకి సంసిద్ధంగా భారతదేశం మెలగాలనీ భారతదేశంలోని కొంతమంది రాజకీయవేత్తలు తప్పుగా చాటుతున్నారనీ. కాని భారతదేశానికి వ్యతిరేకంగా చైనా అనుసరించే ఎట్టి దురాక్రమణ చర్యనైనా ప్రపంచ సోషలిస్టు శిబిరమూ మహత్తరమైన సోవియట్ యూనియనూ మాత్రమే అడ్డుకోగలవని ఆయన చెప్పారు.

ఇటీవల సిక్కింలోని గ్యారెం ఘటన సమయంలో, సోవియట్ యూనియన్ మాత్రమే తన తీవ్ర హెచ్చరిక ద్వారా చైనా ఎటువంటి దుస్సాహసానికి పాల్పడకుండా చేయగలిగిందని ఆయన అన్నారు.

కోతి తీర్పు

భారత పాకిస్తాన్ల మధ్య యుద్ధవిరమణను పటిష్టవంతం చేయడం, విఘ్నం లేకుండా చేసుకోవడం, భారత - పాకిస్తాన్ల మధ్య శాంతి స్థాపనకు మార్గమని అన్నారు. భారత - పాక్ ఘర్షణలో పాశ్చాత్య రాజ్యాలు కోతి తగవు తీర్చినట్లుగానే పాత్రవహిస్తున్నాయనీ, దీనికి ప్రధాన కారణమన్ని అయూబ్ వారిచేతి పనిముట్టుగా మాత్రమే మారిపోయాడని ఆయన అన్నారు.

భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక ప్రాతిపదికను బలపరచుకోవలసివుందనీ, పాకిస్తాన్ పట్ల వ్యతిరేకతతో నైనప్పటికీ భిన్న మతాల మధ్యగల ప్రశాంతతను విచ్ఛిన్నం చేసే వారు పాకిస్తాన్‌కే అవసరమైన పనిచేసి పెడుతున్నారనీ ఆయన చెప్పారు.

మన ఆర్థిక రంగానికి ఉన్న సంకెళ్ళను బద్దలుకొట్టనిదే, దేశ ఆర్థిక రంగంలో అత్యంత ప్రధానమైన నూనె, విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయనిదే దేశాన్ని ఆర్థికంగా స్వయంపోషకం చేయుట ఎలాసాధ్యమని ఆయన ప్రశ్నించారు.

ఆహార విధానం

భారతదేశ ఇంతవరకు పి. యల్ 480 క్రింద అమెరికా నుండి ఆహారధాన్యాల దిగుమతికి 300 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందనీ మన వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ వహించకుండా వదిలివేయటానికే ఆ ధనం ఉపయోగపడిందనీ. మన డబ్బులో కొంత భాగాన్ని అమెరికాకే సమర్పించడం జరిగిందనీ. తత్ఫలితంగానే అమెరికా మన ఆర్థిక విధానంపై పట్టు సంపాదించగలిగిందనీ ఆయన విమర్శించారు.

అధికాహారోత్పత్తి కొనసాగించాలని ప్రభుత్వం మాటాడుతూ, పి. యల్. 480 వస్తు [illegible] కలగడం మంచిదేనని ఆయన చెప్పారు.

కాని అధికోత్పత్తి ఉద్యమాన్ని రక్షణ నిబంధనల దృష్టితో కొనసాగించడంవల్ల ఏ మాత్రం విజయవంతం కాజాలదనీ, ప్రభుత్వ వ్యవసాయ విధానాల్లో మౌలికమైన మార్పులు రావడం ద్వారానే ఆ ఉద్యమం సఫలం కాగలదనీ ఆయన అన్నారు.

పేదలకు బంజర్లు యివ్వాలి

బంజర్లను భూమిలేని పేదలకు పట్టాకివ్వాలని చెప్పారు. కాని వాటిని సాగుచేసే వారిపై ప్రభుత్వం లెవీలు, పెనాల్టీలు విధించి పి. యల్. 480 క్రింద అమెరికాకి కట్టబెట్టడం జాతీయ నినాదాన్ని హాస్యాస్పదం చేయడమేనని అన్నారు.

రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికే అమ్మాలనీ, కొంతవర్తకులకు అమ్మకపు ధాన్యం లెవీ వర్తకులపై మాత్రమే వుండాలనుకూడా చెప్పారు. కాని దేశ రక్షణ పేరిట రైతాంగం యొక్క దేశభక్తియుతమైన భావాల్ని దెబ్బతీస్తుందనీ, కించపరుస్తుందనీ అన్నారు.

అదిలాబాదు జిల్లాలోవున్న విస్తారమైన మెట్టభూముల్ని గురించి ఆలోచించాలనీ, వాటిని లెవీనుండి మినహాయించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదిలాబాదుజిల్లాలో అమ్మకానికి వీలుగా అధికంగా ఎప్పుడూ పండలేదనీ. సెప్టెంబరు నెలలోనే అక్కడ ధాన్యం కొరత వచ్చిందనీ. అది అప్పుడే తీర్చివేయడంకూడా జరిగిపోయిందనీ చెప్పారు.

అక్టోబరులో లెవీ అక్కడ చాలా అల్పంగా మాత్రమే వచ్చిందనీ, ఇక్కడ భూములు వర్షాధారంపైన మాత్రమే పండుతాయని ఆయనచెప్పారు. వర్షాభావంవల్ల ఆదిలాబాదు రైతాంగం మాత్రమే కాకుండా, యావత్తు తెలంగాణా రాయలసీమ రైతాంగం చాలా బాధాకరమైన పరిస్థితిని ఎదుర్కోవలసి వుందని చెప్పారు.

ప్రభుత్వం తన విధానాల్ని అమలు జరిపేటప్పుడు పై విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఇండోనేషియా నష్టాలపై సైనిక వర్గాల వెల్లడి

సింగపూర్, నవంబరు 8

సెప్టెంబరు 30 తిరుగుబాటుకుట్రదారులు మధ్య జావాలో 251 మంది ప్రజలను చంపినట్లు ఇండోనేషియా సైనికవర్గాలవారు ప్రకటించారన్న జకార్తా రేడియో వార్తను నేడిక్కడ మానిటర్ చేయడమైంది.

బెబురిక్ నగరంలో 1001 ఇండ్లు నౌకలు తగుల పెట్టినాయని లాటిన్ నగరం 200 యిండ్లు, బునాల్‌లో 64 యిండ్లు తగులబెట్టారని యీ రేడియో ప్రకటించింది.

హాలండ్, పశ్చిమ జర్మనీల పర్యటనకై శ్రీమతి విజయలక్ష్మీపండిట్ బయలుదేరారు.

ఆహారదిగుమతులకు రాజకీయ షరతులు లేకుండా చూడాలి'

లోక్‌సభలో ఆహార మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

ఆహార వస్తువుల ఉత్పత్తి వున్న పరిమితులను పూడ్చుకొనేటందుకు సాధ్యమైనంత హెచ్చుమొత్తం బైటిదేశాలనుండి దిగుమతి చేసుకోవలసిందే. అయితే, అలాంటి దిగుమతులకు రాజకీయ షరతులు లేకుండా చూసుకోవాలి. అని ఆహారమంత్రి శ్రీసి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో చెప్పారు.

పి.యల్ 480 క్రింద యిప్పటికి 20 లక్షల టన్నుల ధాన్యంవస్తుందనే హామీ లభించింది. అంతకుపైన అదనంగా మరేమన్నా లభిస్తుందో లేదో నేను ఊహాగానం చేయలేను, అని ఆయన అన్నారు.

అమెరికానుండి దిగుమతి చేసుకొనే ధాన్యాన్ని అత్యవసర నిలవలక్రింద జాగ్రత్త చేయడం జరుగుతుంది, అని ఆయన ఒకరి ప్రశ్నకు జవాబిచ్చారు.

వివిధ రాష్ట్రాలనుండి సమాచారం అందిన మీదటగానీ, దేశం మొత్తంమీద పరిస్థితి ఎలావుంది అనే విషయం ఒక సమగ్రమైన అవగాహన యేర్పరచుకో జాలం అని మంత్రి అన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ యస్.యం. బెనర్జీ మరో 28 మంది కలిసి నోటీసు ఇచ్చిన తీర్మానానికి సమాధానంగా ముందు ఒక ప్రకటనచేసి ఆ తరువాత సభ్యులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.

వరిపంట దిగుబడి గత సంవత్సరం 3 కోట్ల 67 లక్షల టన్నులస్థాయి కంటే తక్కువగా వుండవచ్చు. ఖరీఫ్ పంటలకు కూడా వర్షాభావం వల్ల కొంత నష్టం జరిగింది. ఈశాన్య రుతుపవనాలు సంతృప్తికరంగా లేకపోయాయి. అని ఆయన చెప్పారు.

టోకు ధరలు

ధరవరలపరిస్థితి ప్రస్తావించి ఆహారధాన్యాల టోకుధరలసూచి మేనెలలో 137 పాయింట్లనుండి ఆగస్టునాటికి 157 పాయింటుకు పెరిగి, తిరిగి అక్టోబరునాటికి 147 పాయింట్లకు పడిపోయిందని ఆయన చెప్పారు. గోధుమ టోకు ధరకూడా ఆగస్టు, అక్టోబరు మధ్య 144 పాయింట్లనుండి 138 పాయింట్లకు తగ్గిందన్నారు.

మే ఆగస్టు నెలల మధ్య ధరలు పెరగడం మామూలే. అయితే, ప్రస్తుతం గోధుమ ధర తగ్గడం మాత్రం కొంత అసాధారణ విషయం, అని ఆయన అన్నారు.

రేషనింగ్

ఈ సంవత్సరం మొదటినుండే కలకత్తాలో రేషనింగ్ అమలుజరుగుతూవుంది, అక్టోబర్ నుండి మద్రాసు, కోయంబత్తూర్‌లలో చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టడం జరిగింది అని ఆయన చెప్పారు.

మనకున్న ఆహారాన్ని పొదుపుగా వాడుకోవాలి. విందులవిషయంలోనూ, హోటళ్ళలో భోజనాల విషయంలోనూ, కొన్ని అమలు జరపబడుతున్నవి అన్నారు.

మన వ్యవసాయం యీనాటికీ 80 శాతం వర్షపాతంమీదే ఆధారపడివుంది. ఈ సారి వర్షాలుపడటంకూడా చాలా ఎగుడు దిగుడుగా జరిగినవి. ఈ పరిస్థితి అంతటి ఫలితంగా సాధ్యమయినంత హెచ్చుమోతాదులో ధాన్యసేకరణ జరిపి, రేషనింగు ద్వారా పంపిణీని క్రమబద్ధం చేయాల్సిన అవసరం యేర్పడింది.

నిర్బంధ లెవీ పద్ధతిని స్థూలంగా అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయి. మహారాష్ట్ర, బెంగాల్, అస్సాం రాష్ట్రాలు ధాన్య సేకరణకు నిర్ణయించాయి మరికొన్ని రాష్ట్రాలు లెవీకి యితర పద్ధతులుచేపట్టుచున్నవి అని ఆయన చెప్పారు.

అమెరికా చిత్తశుద్ధి!

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 8

అమెరికా ప్రభుత్వం నాటో, సియాటో, సెంటో కూటాలోని తన సహచర రాజ్యాలను పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయవద్దని చెప్పినటు మనకు చెప్పింది. అని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

అమెరికా స్వయంగా పాకిస్తాన్‌కు ఆయుధాలివ్వడం నిలిపివేసింది. అని కూడా ఆయన అన్నాడు.

దివి తాలూకా రైతు సంఘ సదస్సు

చల్లపల్లి, నవంబరు 8

దివి తాలూకా రైతు సంఘ సదస్సు నవంబరు 10 వ తేదీ ఉదయం 11 గంటలకు కొండవరం గ్రామంలో ప్రారంభం అవుతుంది. ఈ సదస్సుకు రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు, శాసన సభ్యులు శ్రీ మైనేని లక్ష్మణస్వామిగార్లు హాజరవుతారు.

గోవా ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

పాంజిమ్, నవంబరు 8

గోవా మంత్రివర్గంపై రాష్ట్ర శాసన సభలో వచ్చిన ఒక అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకొనేటందుకు స్పీకర్ అనుమతించారు.

ఆదాయపు పన్ను తగ్గింపు

టి. టి. కె. సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 8

వసూళ్ళను అభివృద్ధిపరచి, ఆదాయపు పన్ను రేటును మరికొంత తగ్గించడం సాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి నేడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కంపెనీలపై విధించే పన్నుల విధానాన్ని సరళం చేసే పథకంలో సర్ టాక్స్ యథాతథంగా వుంచబడుతుందని ఆయన చెప్పారు.

ఆర్జనను క్షుద్రంగా పరిగణించరాదు. వ్యయాన్ని అదుపులో పెట్టాలి అని ఆయన స్పష్టీకరించారు.

ఆర్జన జరిగితేనే సమాజానికి ప్రయోజనకరంగా పొదుపూ కొంత జరుగుతుంది. దుబారా ఖర్చుద్వారా అసమానతలు పెరుగుతవి అని చెబుతూ విపరీతమైన ధరలు పెట్టి ప్రభుత్వ వాణిజ్య సంస్థకోసం విదేశాలనుండి కొన్నను కొనుగోలు చేయడం జరుగుతూ వుందని ఆయన విమర్శించారు.

ఈ సంవత్సరం గత ఏడేండ్లలో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పన్నుల రేటును తగ్గించాం. అందుకని పన్నుల వసూలును క్రమబద్ధం చేయాలని ఆయన అన్నారు.

స్వచ్ఛందంగా గుప్తధనాన్ని బైట పెట్టే పథకానికి విపుల ప్రచారం కల్పించవలసి వుందని ఆయనఅన్నారు.

'66-67 రాష్ట్ర ప్రణాళికలో విద్యుత్పథకాలకు ప్రాధాన్యం

హైదరాబాద్, నవంబరు 8

1966 _ 67 సంవత్సరంలో మన రాష్ట్ర ప్రణాళికా వ్యయం సుమారు రు 80 కోట్లు వుంటుంది ఈ మొత్తంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు వ్యయాన్ని చేర్చలేదు ఈ వార్షిక వ్యయం మొత్తంలో హెచ్చుభాగం విద్యుచ్ఛక్తి ఉత్పాదనకే ఖర్చు చేయబడనున్నటు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇప్పుడు నిర్మాణంలో వున్న విద్యుత్ పథకాలతోపాటు మరికొన్ని కొత్తవాటిని కూడా యీ వార్షిక పథకంలో చేర్చుతున్నారు.

వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు యీ పథకాల వివరాలను తయారుచేసే పనిలో ప్రస్తుతం నిమగ్నులైవున్నారు.

ఈ ప్రతిపాదనలను నవంబరు 15_17 తేదీలలో ఢిల్లీలో జరిగే ప్రణాళికా సంఘ సమావేశం ముందు పెడతారు.

నాలుగో ప్రణాళికలో మనరాష్ట్రానికి సంబంధించిన మొదటి సంవత్సర వ్యయం రు 101 కోట్లనుండి సుమారు 80 కోట్ల రూపాయలకు తగ్గించడం జరిగింది. ఈ తగ్గింపు ప్రణాళికా సంఘం సూచనపైనే జరిగింది. దేశ అత్యవసర పరిస్థితి దృష్ట్యా త్వరలో పూర్తి చేయటానికి వీలైన, త్వరలో ఫలితాలిచ్చే పథకాలను మాత్రమే చేపట్టాలని ప్రణాళికా సంఘం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చింది. 1966 _ 67 వార్షిక ప్రణాళికను అనుసరించే మొత్తం 4 వ ప్రణాళిక అంతా వుంటుందని [illegible]. ఈ వార్షిక ప్రణాళికను 4 వ ప్రణాళిక కొనసాగింపుగానే పరిగణించాలని కూడా ప్రణాళికా సంఘం తెలియజేసింది.

విద్యుచ్ఛక్తి పథకాలు

1966_67 ప్రణాళికలో కొత్తగూడెం, రామగుండం, ఎగువ సీలేరు పథకాలు చేరి వుంటవి.

అదేవిధంగా ప్రస్తుతం నిర్మాణంలో వున్న యిరిగేషన్ పథకాలన్నింటిని కొనసాగించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ వార్షిక వ్యయాన్ని (రు. 17.5 కోట్లు) కేంద్రమే భరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని అని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

టెలివిజన్ ఫ్యాక్టరీ

నిర్మాణంలో తోడ్పాటుకు హంగరీ సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబర్ 8

టెలివిజన్ సెట్లను తయారుచేసే ఒక ఫ్యాక్టరీని నిర్మించేటందుకు భారత దేశానికి తోడ్పడ్డానికి తమదేశం సిద్ధంగా వుందని హంగరీ లఘుపరిశ్రమలమంత్రి శ్రీమతి జోసెఫ్ నాగీ నేడిక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

మేము యిప్పటికే భారతదేశానికి 2 వేల టెలివిజన్ సెట్లను సరఫరా చేశాం. ఈ సంవత్సరాంతానికి మరో 2 వేల సెట్లు అందచేస్తాం. బ్రిటన్, జర్మనీ, నెదర్లాండ్స్ వంటి అభివృద్ధిచెందిన దేశాలుగూడా మావద్ద వాటిని ఖరీదు చేస్తున్నవి.

భారతదేశ వ్యవసాయాభివృద్ధికి తమ దేశం తోడ్పడగలదని రసాయనిక ఫ్యాక్టరీల నిర్మాణానికి పంపుసెట్లు, ట్రాక్టర్ల వంటి వాటిని సరఫరా చేయగలమని ఆమె కూడా చెప్పారు.

భారత వైమానిక దళ సామర్థ్యం

ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ వివరణ

కలకత్తా, నవంబరు 8

ఇటీవల పాకిస్తాన్‌తో సంఘర్షణ జరిగినప్పుడు కోల్పోయిన విమానాలను భారత దేశం ఇప్పటి కల్లా తిరిగి పూడ్చుకొన్నదని విమాన దళాధిపతి ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

ఆ పోరాటంలో భారత, పాకిస్తాన్ దేశాలు పొందిన నష్టాలు 1:2 నిష్పత్తిలో వున్నాయి. మన వైమానికుల పోరాట పటిమ ప్రశంసనీయంగా వుందని ఆయన వర్ణించారు.

అంబాలాపై పాకిస్తాన్ వేసిన బాంబుల వల్ల భారత విమానాలు 27 ధ్వంసమైనట్టు పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అబద్ధమనీ, పాకిస్తాన్ వేసిన మూడు బాంబులలో ఒకటి పేలనే లేదని, మరొకటి విమాన స్థావరం 'రన్‌వే'పై పేలినదని, మూడవది ఒకభవనంపై పడినదని ఆయన వివరించారు.

పాకిస్తాన్ జరిపిన విమాన దాడులన్నీ సాధారణంగారాత్రిపూట జరిగాయి. అందుచేత, పాక్ వైమానికులు జారవిడిచిన బాంబులవల్ల జరిగిన నష్టాన్ని సరిగా అంచనా వేయలేరు, వారికి చీకట్లో ఏమీ కన్పించదు అని ఆయన అన్నారు.

చైనా ప్రమాదం గురించి పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎయిర్ మార్షల్ అర్జున్ సింగ్ సమాధానమిస్తూ, చైనా పోరాట శక్తిని అమితంగాఅంచనా వేయడం జరుగుతున్నదన్నారు.

సర్గోధా విమానస్థావరం క్రింద భూగర్భ స్థావరం వున్నట్టు వెలువడిన వార్తలు నిజం కావని ఆయన ఖండించారు.

కేరళలో రాష్ట్రపతి పాలన పొడిగింపు

న్యూఢిల్లీ, నవంబరు 8

కేరళలో మరో ఆరు మాసాలపాటు రాష్ట్రపతిపాలనను పొడిగించే ప్రభుత్వ తీర్మానాన్ని పార్లమెంటు ఉభయసభలు నేడు ఆమోదించాయి.

బ్రిటన్ జిత్తులమారితనం

భారత-పాక్ వైమనస్యానికి కారణమని జపాన్ కాన్సల్ జనరల్ అభిప్రాయం

విజయవాడ, నవంబరు 8

జపాన్ కాన్సల్ జనరల్ యస్. తకాసే నేడిక్కడ పత్రికావిలేకరులతో మాటాడుతూ, బ్రిటన్ జిత్తులమారితనంతో వ్యవహరించి భారత ఉపఖండాన్ని కృత్రిమంగా విభజించి భారత - పాక్ దేశాల మధ్య ఆరని చిచ్చుపెట్టి పోయిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

భారత - పాక్ దేశాల సంఘర్షణ సందర్భంగా జపాన్ భారతదేశానికిస్తున్న సహాయం నిలిపివేసిందన్న వార్త వాస్తవం కాదని ఆయన పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ అన్నారు.

భారత-పాక్ సంఘర్షణలో జపాన్ భారత్ పట్ల సానుభూతి కలిగివున్నదని ఆయన అన్నారు.

ఇండొనేషియా ఘటనలపై పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ పరిస్థితి స్పష్టంగా తెలియరావటంలేదని. ముందుముందు ఏమిజరుగనున్నదో ఊహించలేమని, తమ ప్రభుత్వం పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తూ వున్నదని ఆయన అన్నారు.

ఇటీవల భారత్-పాక్ సంఘర్షణ సందర్భంగా చైనా తీసుకొన్న వైఖరి, ఆదేశాన్ని అప్రతిష్ఠ పాల్జేసిందన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎరువులకొరత అధికంగా వున్నదని, ఈ దృష్ట్యా భారత దేశంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని జపాన్ నిర్మించగలదా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయంలో భారత ప్రభుత్వం చొరవతీసుకొని వ్యవహరిస్తే ఈ ప్రతిపాదనను తమ ప్రభుత్వం పరిశీలించేందుకు అవకాశాలు కలవని ఆయన అన్నారు.

నిహతులైన భారత సైనికులు

ఢిల్లీలో వివరాల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

భారత-పాక్ సంఘర్షణ ప్రారంభమైనప్పటినుంచి నవంబరు 5 వ తేదీవరకు మరణించిన భారత సైనికులసంఖ్య 2,212 అని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించారు గాయపడినవారిసంఖ్య 7,636, జాడతెలియని వారిసంఖ్య 1500.

గాయపడిన సైనికులలో 1010మంది తిరిగి డ్యూటీలో చేరారు. మిగతా క్షతగాత్రులలో అత్యధికులు త్వరలోనే డ్యూటీలో చేరగలరు.

ఈ వివరాలను లోక్‌సభలో నేడు ప్రకటించారు.

అణ్వస్త్రాల నిర్మూలనకే మనం కృషి చేయాలి

లోక్‌సభలో ప్రధానిశాస్త్రి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 8

అణ్వస్త్రాల నిర్మూలనకోసం మనం కృషి చేయాలేతప్ప, వాటికోసం మనం తాపత్రయ పడాల్సిన అవసరమేమీ లేదని ప్రధాని శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఇటీవలి భారత - పాక్ సంఘర్షణ కూడా మన యీ మౌలిక విధానానికే సమర్థన చేకూర్చింది అని ఆయన అన్నారు.

మనదేశం అణ్వస్త్రాల తయారీకి ఉపక్రమించాలంటూ కొందరు పార్లమెంటు సభ్యులు యిటీవల ప్రభుత్వానికి సమర్పించిన ఒక విజ్ఞప్తికి ప్రభుత్వం సమాధానమేమిటని శ్రీ పి. వి. బరూ మరికొందరు కలిసి ఆయనను అడిగారు.

చైనా అణ్వస్త్రాలు సమకూర్చుకొన్నది. మన దేశాన్ని బెదిరిస్తున్నది. అయినా మనం అణ్వస్త్రాల నిర్మూలనకోసం కృషి చేయాలే తప్ప, వాటిని సమకూర్చుకోవడం కోసం మాత్రంకాదు అని ప్రధాని చెప్పారు.

మానవజాతికి అణ్వస్త్రాలు తెచ్చిపెడుతున్న ప్రమాదాన్ని గుర్తించి అగ్రరాజ్యాలు అణ్వస్త్రాల నిషేధానికి గట్టిగా కృషిచేయగలవని ఆశిస్తున్నాం అని ఆయన అన్నారు.

పౌరరక్షణా వ్యవస్థ పటిష్ఠత

ముఖ్యమంత్రులసభ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 8

శత్రు చొరబాటుదారులనూ, విద్రోహకారులనూ, పారాట్రూపర్లనూ ప్రతిఘటించడానికి అవసరమైన శిక్షణ కలిగిన పౌరరక్షణ దళాలను తయారుచేయడం అవసరమని ముఖ్యమంత్రుల సభ యేకాభిప్రాయానికి వచ్చింది.

ఈ సభకు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా అధ్యక్షత వహిస్తున్నారు.

పౌరరక్షణ వ్యవస్థను యితోధికంగా పటిష్ఠం చేయవలసిన అవసరం కలదనివారు నిర్ణయించారు.

సరిహద్దు ప్రాంతాల్లో పౌరులందరికీ ఆయుధాలివ్వాలని కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులుచేసిన సూచనను యీ సభ తిరస్కరించింది. అయితే యీ ప్రాంతాల్లో హోంగార్డు దళాలను మరింత కట్టుదిట్టం చేయడం అవసరమనే అభిప్రాయం వెలిబుచ్చింది.

సరిహద్దు ప్రాంతాల్లో నిర్వాసితుల పునరావాస కల్పనకోసం ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘం యేర్పాటు చేయబడింది. దీనికి కేంద్ర హోంమంత్రి అధ్యక్షత వహిస్తారు.

భారత - పాకిస్తాన్‌ల మధ్య యిటీవలి పోరాటం జరిగిన సందర్భంలో డిటైన్ చేయబడినవారి సమస్య గురించికూడా యీ సభ చర్చించింది, దేశభద్రత దృష్ట్యా యీ చర్య అవసరమేనని నిర్ణయించింది.

సభలో కేంద్ర మంత్రులు, శ్రీయుతులు నందా, చావన్‌లు పాల్గొన్నారు.

రాజస్థాన్, పంజాబ్, కాశ్మీర్ ముఖ్యమంత్రులు గూడా నేటి సమావేశంలో మాటాడారు.

పౌర రక్షణ చర్యలకు అయ్యే వ్యయంలో హెచ్చుభాగాన్ని కేంద్రమే భరించాలని సమావేశం తీర్మానించింది.

1,67 వేలమంది నిర్వాసితులు

ఇటీవలి పాక్ దురాక్రమణ ఫలితం

న్యూఢిల్లీ నవంబరు 8

భారత పాక్ పోరాటం సందర్భంలో పంజాబ్, జమ్మూ-కాశ్మీరు రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాలలో ఒక లక్ష 67 వేల మంది పౌరులు నిర్వాసితులైనారని, పునరావాస మంత్రి శ్రీ మహావీర్‌త్యాగి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆయుధాల సరఫరాపై బ్రిటన్ అమెరికాల ఆంక్షలు

రక్షణమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 8

బ్రిటన్ అమెరికా దేశాలు తమ ఆయుధాల సరఫరాలపై నిర్బంధాలు విధించిన పరిస్థితి దృష్ట్యా, ఆవిషయం ఆదేశాలను అభ్యర్థించడం వల్ల ప్రయోజనమేమీ లేదు. అని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో శ్రీ స. కె. దేవ్ అడిగిన ఒకప్రశ్నకు జవాబుగా చెప్పారు.

సాధారణ వాణిజ్యమార్గాలద్వారా అమెరికా తన ఆయుధాల అమ్మకాన్ని నిషేధించలేదు. అయితే బ్రిటన్ మాత్రం లైసెన్సుల పద్ధతి ప్రవేశపెట్టింది. ఒకొక్క లైసెన్సు దరఖాస్తును పరిశీలిస్తుంది. దానిని మంజూరు చేస్తాయి. అందువల్ల కొంత జాప్యం తప్పదు అని శ్రీ చావన్ చెప్పారు.

కూలిన శత్రువిమానాల సంఖ్య 755 కి పెరుగుదల

పారిస్, నవంబరు 8

ఉత్తర వియత్నాంపై నిన్న దాడిచేయడానికి వచ్చిన అమెరికన్ యుద్ధవిమానాలలో ఏడు నేలకూల్చబడినవని. దీనితో ఉత్తర వియత్నాం భూభాగంపై కూల్చబడిన అమెరికన్ విమానాల సంఖ్య 755 కి పెరిగినదని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నాం రాజధాని హనోయికి 22 మైళ్ళ దూరంలోగల మిస్సైల్ కేంద్రంపై నిన్న తమ విమానాలు దాడిచేసినట్టు సైగాన్‌లో అమెరికా సైనికాధికారులు నేడు ప్రకటించారు. తమ విమానం ఒకటి కూలిపోయిందని వారు పేర్కొన్నారు.

1,39,000 శత్రు సైనికుల హతం

ఈ సంవత్సరం మొదటి తొమ్మిదినెలల లోను 8081 మంది అమెరికన్ సైనికులతో సహా మొత్తం 1,39,000 శత్రు సైనికులను దక్షిణ వియత్నాంలో వియత్‌కాంగ్ గెరిల్లాలు వధించారని నవచైనా వార్తాసంస్థ హనోయ్ విలేకరి తెలుపుతున్నాడు

కాశ్మీరులో పాక ముఠా అరెస్టు

సాదిక్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

కాశ్మీరులో అనేక గృహదహనాలకు విద్రోహ చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ ముఠా నొకదానిని పట్టివేశామని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ వెల్లడించారు.

గత నాలుగు రోజులలో ఈ ముఠా నాయకునితోసహా ముఠాలోని వారందరిని అరెస్టు చేశామని, వారంతా పాకిస్తాన్ దేశస్థులేనని, వారి అరెస్టుతో గృహదహనాలు, విద్రోహ చర్యలు నిలిచిపోయాయని శ్రీ సాదిక్ ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రకటించారు.

2 రోజుల్లో 17 సార్లు పోరాట విరమణ ఒప్పందం అతిక్రమణ

లాహోర్ మండలంలో పాక్ సైనికులచే

న్యూఢిల్లీ నవంబర్ 8

ఈ నెల 5 6 తేదీల్లో డోగ్రాయ్ బర్కీ మండలాల్లో పాకిస్తానీలు మొత్తం 17 సార్లు పోరాట విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

లాహోర్ మండలంలోని డోగ్రాయ్‌కి దక్షిణంగాను, బర్కీ పరిసరాల్లోనూ ఖాయ్ 5,6 తేదీలలో కొత్త స్థావరాలను యేర్పరచుకోవడం, వున్న వాటికి కొత్త బలాల్ని సమీకరించుకుంటూ వుండటం కన్పించింది.

నవంబరు 6 వ తేదీ మధ్యాహ్నం వారు రాజోకెకి దక్షిణంగా ఒక చోట మన భూభాగంలోకి చొరబడి వచ్చారు. మన సైనికులు సవాల్ చేయగా వెనుదిరిగి పోయారు. ఫాజిల్కా, రాజోకె గ్రామాల పరిసరాల్లో రైఫిళ్ళతోనూ, తేలికరకం మరతుపాకులతోనూ మన స్థావరాలపై కాల్పులు జరిపారు.

6 వ తేదీన కసూర్ మండలంలోనూ సియాల్‌కోట మండలంలోనూ పాక్ విమానాలు మన గగనసీమను అతిక్రమించి ఎగిరాయి.

రాజస్థాన్ మండలంలోకూడా రెండుచోట్ల పాక్ విమానాలు మన భూభాగంపై తిరిగాయి.

ఇద్దరు పాక సైనికుల వధ

కలకత్తా, నవంబర్ 8

24 పరగణాలలోని బోయ్‌రా స్థావరం వద్ద నేటి ఉదయం తూర్పు పాక్ రైఫిల్ దళానికి పశ్చిమ బెంగాల్ సరిహద్దు పోలీసులకూ మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారు.

ఈ స్థావరంవద్ద గత నాలుగు రోజులుగా కాల్పులు జరుగుతున్న విషయం పాఠకులెరిగినదే.

సిక్కిమ్, లడక్ సరిహద్దులలో చైనా బలాల సమీకరణ

చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 8

సిక్కిమ్, లడక్ సరిహద్దులలో చైనా సైనిక బలాల సమీకరణ ఇంకా కొనసాగుతూనే వున్నదని రక్షణ మంత్రి శ్రీ వై.బి. చావన్ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు వెల్లడించారు.

స్వేచ్ఛా రేవుగా పోర్ట్ సయ్యద్

కైరో, నవంబర్ 8

పోర్ట్ సయ్యద్‌ను స్వేచ్ఛా రేవుగా ప్రకటించాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నిశ్చయించినట్టు కైరో రేడియో నేడు ప్రకటించింది.

నిడుబ్రోలులో పోలీసు దాడులు

ఆసుపత్రి కార్మికుల సమ్మెను దెబ్బతీయడానికి

నిడుబ్రోలు, నవంబరు 8

నిడుబ్రోలులో తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా సమ్మె సాగిస్తున్న సాల్వేషన్ ఆర్మీ ఆసుపత్రి కార్మికుల ఇళ్ళపై గత రాత్రి 12 గంటల వేళ పోలీసులు దాడి జరిపి సమ్మెదార్లను విపరీతంగా బెదిరించారు. ఎవరినీ అరెస్టు చేయలేదు.

నిన్న ఉదయం విజయవాడ, గుంటూరు, తెనాలి పట్టణాలనుండి సైకిళ్ళపై వచ్చిన ఆసుపత్రి కార్మికులు నిడుబ్రోలు ఆసుపత్రి కార్మికుల సమ్మె పోరాటాన్ని బలపరుస్తూ ఇక్కడ ఊరేగింపు జరిపారు.

కార్మిక నాయకుల నిరాహారదీక్ష మూడు రోజులనుండి సాగుతున్నది.

అధికోత్పత్తి సాధనకు కార్మికవర్గం దృఢదీక్ష: దమననీతికి నిరసన

ఢిల్లీ కార్మికవర్గం ఐక్య ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 8

దేశరక్షణ కృషిలో అధికోత్పత్తి సాధన పట్ల తమ దృఢదీక్షను వ్యక్తం చేస్తూ, 5000 మంది కార్మికులు నేడు లోక్‌సభముందు ఒక ప్రదర్శన గావించారు.

ఢిల్లీలోని వివిధ కార్మికసంఘాల సంయుక్త యాజమాన్యాన యీ ప్రదర్శన జరిగింది.

వారు లాంఛనప్రాయంగా 1,031 రూపాయల రక్షణ నిధిని ప్రధానికి సమర్పించారు.

దేశరక్షణపట్ల తమ దీక్షను వ్యక్తం చేస్తూ, అత్యయిక పరిస్థితిని ఆసరాగా తీసుకొని ప్రభుత్వమూ, యజమానులూ తమపై అమలుజరుపుతున్న దమన విధానాలను నిరసిస్తూ, పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి ప్రదర్శకులు ఒక మెమొరాండం ప్రధానికి సమర్పించారు.

తమ జీతనాతాలు ఎదుగూ బొదుగూ లేకుండా వుండగా జీవితావసర వస్తువులధరలు చుక్కలంటుతున్నాయని తెలియజేశారు.

అత్యయిక పరిస్థితిలో ఫ్యాక్టరీల మూతనూ, కార్మికుల తొలగింపులనూ అనుమతించరాదని వారు డిమాండు చేశారు.

బియ్యపు గింజ వెల రు. 81 లు

కరీంనగర్, నవంబరు 8

ఇక్కడ గతరాత్రి ఒక బియ్యపు గింజను వేలంపాటలో రు 81 లకు ఒకరు పాడారు, ఆ డబ్బు రక్షణనిధికి జమకట్టారు.

ఆ బియ్యపు గింజకు అంత విలువ చేకూరడానికి కారణమేమిటి? ఇటీవల ప్రధాని శాస్త్రి భారతజాతికోసం రూపొందించిన "జై జవాన్, జై కిసాన్" అనే నినాదాన్ని ఆ బియ్యపు గింజపైన స్థానిక శిల్పి "రహీం" అతి నేర్పుగా చెక్కారు.

సోమవారంనాడు మూడుగంటల తర్వాత హోటళ్ళు, కాఫీ క్లబ్బులు, భోజనాల వగైరా పెట్టరాదనే మద్రాసు ప్రభుత్వ నిషేధం ఈనెల 15 నుండి అమలులోకి వస్తుంది.

3 నెలలకు 16, లక్షల డాలర్లపైగా

న్యూఢిల్లీ నవంబర్ 8

భారత పాకిస్తాన్ దేశాలమధ్య పోరాట విరమణను పర్యవేక్షించే ఐ.రా.స పరిశీలకుల కోసం మూడు మాసాల్లో 16 లక్షల 45 వేల డాలర్ల ఖర్చు అవుతుందని, తెలుస్తున్నది.

గిల్గిట్ సైనిక స్థావరం స్థాపనకు అమెరికా బ్రిటన్‌ల కుట్ర: అదిలాబాద్ సభలో శ్రీ గౌడ్ ప్రసంగం

హైదరాబాదు, నవంబరు 8

రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యవర్గ సభ్యులు డా॥ రాజబహదూర్ గౌడ్ అదిలాబాద్ జిల్లాలో సుమారు నాలుగు రోజులు పర్యటన జరిపి, జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఆదిలాబాద్, బోధన్, ఖానాపూర్, నిర్మల్‌లలో ఏర్పాటు చేయబడిన సభలలో ప్రసంగించారు. నిర్మల్‌లోని స్థానిక న్యాయవాదులు, మేధావులు భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణ సమస్యపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

పాకిస్తాన్ ఆక్రమణక్రిందవున్న కాశ్మీర్ భూభాగంలోని గిల్గిట్‌పై ఆధిపత్యం సంపాదించి, అక్కడ తమ సైనిక కేంద్రాన్ని నెలకొల్పాలని అమెరికా ఎంతోకాలంగా ఉవ్విళ్ళూరుతోందనీ, దాని ఫలితంగానే కాశ్మీరుపై పాకిస్తాన్ కోరుతున్నట్టు హక్కులను ఆంగ్లో, అమెరికా సామ్రాజ్యవాదులు బలపరచడం జరిగిందని గౌడ్ చెప్పారు. కాశ్మీర్ సమస్యకు జనవాక్యసేకరణే మార్గమనే అభిప్రాయాన్ని అమెరికా నెమ్మదిగా వదులుకుంటూందనే వార్తలపై ప్రధానిశాస్త్రి ఎటి భ్రమలు పెట్టుకోరాదని ఆయన హెచ్చరించారు ఒక వేళ జనవాక్యసేకరణనువదులుకున్నప్పటికీ, కాశ్మీరును విభజించడానికి అమెరికా మరో మార్గం తప్పక పన్నుతుందని కూడా ఆయనచెప్పారు. తన సైనిక స్థావరాన్ని ఆసియాలో అత్యంత ప్రధాన కేంద్రమైన కాశ్మీరులో తప్పనిసరిగా నెలకొల్పుకోవాలనే గట్టి ఉద్దేశంతోనే అమెరికా వుందనే విషయాన్ని మరచిపోరాదని ఆయన హెచ్చరించారు.

ఆయన యింకా క్రింది విధంగా చెప్పారు: షేక్ అబ్దుల్లా యిటీవల తన అభిప్రాయాన్ని అమెరికాకి అనుకూలంగా మార్చుకున్నాడనే కారణం చూపి, కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనం చేయాలని 1951 లో కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు చేసిన నిర్ణయం చెల్లనేరదని వాదించడం రాజకీయంగా సరికాదనీ, ఉత్త ఊహాగానం మాత్రమేననీ అన్నారు.

కామన్వెల్తు నుండి వైదొలగాలి

ప్రస్తుత భారత - పాక్ సంఘర్షణలో బ్రిటన్ భారత వ్యతిరేక వైఖరిని అవలంబించిన దృష్ట్యానేగాకుండా, కామన్వెల్తు భారత దేశానికి ఒక గుదిబండగా తయారయిందనీ, మన ఆర్థిక విధానానికి, అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధికి సంకెళ్ళుగా తయారయిపోయిందనీ, అందుచేత భారతదేశం వెంటనే కామన్వెల్తునుండి తెగతెంపులు చేసుకుని బయటపడాలనీ చెప్పారు.

కామన్వెల్తునుండి వైదొలగాలనే కోర్కెను వ్యతిరేకించాలని స్వతంత్రపార్టీ చేసిన నిర్ణయాన్ని విమర్శిస్తూ, ఆ పార్టీ గవర్నరు జనరలు రాజాజీ బ్రిటిష్ దాసరికంనుండి భారతదేశం విడిపోవడానికి వ్యతిరేకం తెలియజేస్తున్నారని ఆయన అన్నారు.

కొందరు కాంగ్రెసు అగ్రనాయకులు కూడా భారతదేశం కామన్వెల్తు నుండి వైదొలగాలనే డిమాండును వ్యతిరేకిస్తున్నారనీ, ఇటీవల జరిగిన ఘటనలుకూడా వారిని యేమాత్రం కదిలించకపోవడం వారిలో దేశభక్తి భావాలు అడుగంటిపోయాయని తెలియజేస్తోందనీ ఆయన విమర్శించారు.

జాత్యహంకారి చైనా

చైనా నాయకత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు. [illegible]

(మిగతా 2 వ పేజీలో)



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బుతో ఆనందంగా స్నానం చేయండి! [illegible]

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

[illegible].L.50-140

రేడియో

గురువారం, నవంబరు 11

శక 1887 ★ కార్తీక 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిల్స్)

ఉదయం: 6.30 శుభోదయం - ప్రసార విశేషాలు; 6.40 ఆం. వా; 6.45 భక్తిరంజని; 6.55 సూక్తి సుధావళి; 7.00 తె. వా; 7.15 ప్రాంజలి; 7.30 సంగీతశిక్షణ; 7.45 టి. ఆర్. గంగాధరం; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.20 యం. వి. రమణమూర్తి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 11.45 హైస్కూల్ క్విజ్; 12.05 గానసుధ; 12.15 వార్తలు-వ్యాఖ్యలు; 12.30 కార్మికుల కార్యక్రమం; హై. రిలే. 1.00 టి. ఆర్. గంగాధరం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామలక్ష్మి ప్రింకు; హై. రిలే; 5.50 బాలవిహార్ పిల్లల కార్యక్రమం. హై. రిలే; 6.05 నవ్యపరాగ హై. రిలే: 6.15 ప్రాం. వా: 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యవసాయిక విషయాలు; హై. రిలే; 7.00 తె. వా; 7.15 హిం. వలే; 7.30 చతురంగం, రూపకం; 7.45 రాగం, తానం, పల్లవి; హై. రిలే; 8.30 జే. కె. ఫి: 8.45 చిత్రసంగీతం, ఫిల్మీ సంగీతం: 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 అంగ్లం; 9.25 వి రామ సంగీతం; 9.30 అఖిల భారత రూపకం; హై. రిలే; 10.00 సంగీత రూపకముల పాటలు; 10.15 దర్శపురి సుబ్బారావు కృతులు; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ 740 కిలోసైకిల్స్)

ఉదయం: 6.30 సుప్రభాతం - కార్యక్రమ వివరణ; 6.40 ఆం. వా; 6.45 భక్తిరంజని; 6.55 సూక్తిముక్తావళి; 7.00 తె. వా. 7.15 ప్రాంజలి; ని. వా. రిలే; 7.30 టి. ఎన్. రాజరత్నం పిళ్లై; 7.45 సంగీత శిక్షణ; 8.00 ఆం. వా; 8.15 సంకీర్తనం; 8.30 ఢి. వా. వలే; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు; ఢి. వా. రిలే; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 మహిళా సమాజం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా, 1.50 తె. వా; 2.00 సుగమ సంగీతం; 2.10 ఉ. వా; 2.20 వివిధభారతి పార్మాయక్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామలక్ష్మి ప్రింకు; 5.55 ఉ. వా; 6.05 పద్యపఠనము; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యవసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 డిక్ - భవన; 7.30 చతురంగం; ఢి. రిలే; 7.45 రాగం, తానం, 8.00 రే డి. రిలే; 8.45 సి. ఆర్. [illegible] వీణ; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 అఖిలభారత రూపకము; 10.00 [illegible]; 10.20 అంగ్లం; 10.30 ఆ. వా. 10.35 నేటి భావన, జనగణమన - సమాప్తి.

కడప

365.5 మీ (1130 కిలోసైకిల్స్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిల్స్)

సాయంత్రం 5.30 నుండి రాత్రి 9.30 వరకు

హైదరాబాద్ - బి

33.42 మీ (8855 కిలోసైకిల్స్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఎ. వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిల్స్)

8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిల్స్)

(హైదరాబాద్ మాత్రమే)

11.45 హై. ఎ వలె; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం 12.30 హై. ఎ. వలె; 1.00 వీణ: [illegible]; 1.30 హై. ఎ. వలె; 2.10 వీణ: [illegible]; 2.30 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసైకిల్స్)

సాయంత్రం: 6.30 హై. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 8.30 వాద్య సంగీతం లాల్గుడి జయరామన్. [illegible]; 8.55 హై. ఎ. వలె; 9.15 ప్రస్తుతాంశం 9.30 హై. ఎ. వలె; 10.00 ఎస్. గోపాలరత్నం; 10.10 హై. ఎ. వలె; 10.35 నేటి భావన, జనగణమన - ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసైకిల్స్)

ఉదయం: 6.30 మంగళగానం 6.35 మద్రాస్ ఎ. వలె; 6.40 ఆం. వా; 6.45 మద్రాస్ ఎ. వలె; 7.00 తె. వా. (193.5 మీటర్లపై గూడా) 7.15 సంగీత సుంజరి 7.30 మద్రాస్ ఎ. వలె; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

(211.3 మీ 1420 కిలోసైకిల్స్)

మధ్యాహ్నం: 12.30 మద్రాస్ ఎ. వలె; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 మహిళామండలి ప్రీతి కార్యక్రమము; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం; 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం. వా; 6.05 మద్రాసు ఎ. వలె; (193.5 మీటర్లపై గూడా) 6.20 స్థానిక ప్రకటనలు - వాణిజ్య వార్తలు - కార్యక్రమ వివరణ; 6.35 [illegible] సంగీతం; 6.40 ఎస్. వి. కృష్ణమూర్తి; 7.00 తె. వా; 193.5 మీటర్లపై గూడా)

7.15 వాద్యసంగీతం; వీణ, గోటు వాయిద్యం; 7.30 గీతమాలిక; 8.10 వినాయ సంగీతం; 8.15 అంజలి; 8.30 రేడియో ఫీచర్; 8.45 వినాయ సంగీతం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 అంగ్లం; 9.30 అఖిల భారత రూపక కార్యక్రమము: (తెలుగు); హై. రిలే: 10.00 మ. ఎ. వలె; 10.30 ఆం. వా; 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వేలం ప్రకటన

ఇందుమూలముగా అందరకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాదు డివిజన్ అటవీ శాఖ యొక్క 1966-67 సం॥ [illegible] కొరకు తంగేడుబావి కొట్టిన మరియు కొట్టబడవలసిన [illegible] యొక్క వేలము తేదీ 25, 26 నవంబరు 1965 ఉదయం 11 గంటలకు ఫారెస్టు డివిజన్ మహబూబాబాదులో వేలం వేయబడును.

వేలమునకు సంబంధించిన ఇతర వివరములు ఆయా రేంజి ఆఫీసులలో అనగా రేంజి నర్సంపేట, కొత్తగూడెం, గూడూరు, కేసముద్రం మరియు మహబూబాబాదులలో పొందగలరు.

డి. వెంకటరావు
అటవీశాఖ అధికారి కార్యాలయము
మహబూబాబాదు

ప్రకటన

తూములూరి శివరామకృష్ణశర్మగారు [illegible] యింటిని నా క్లయింటు ఆన్నే [illegible] రు. 3500 లకు విక్రయించుటకు ది 7-11-65 వ తేదీ సాయంత్రం వచ్చుకొని రు. 500 లు బయానా క్రింద తీసుకున్నారు. క్రయ కంట్రాక్టు వ్రాయుటకు [illegible] కంట్రాక్టు వ్రాసియిచ్చినచో రెండు నెలలలో కంట్రాక్టు అమలు జరుపుటకు కాలహరణం [illegible] కంట్రాక్టు వ్రాసియివ్వక [illegible] రు. 500 లు తీసుకున్నారు. కాని నిన్న సాయంత్రం శివరామకృష్ణశర్మగారన్నూ వారి బావగారన్నూ వచ్చి [illegible] బయానా తీసుకోమని కోరగా నా క్లయింటు తీసుకొన నిరాకరించినది. [illegible] ఎవ్వరు ధర యిచ్చినను [illegible] నా క్లయింటు [illegible] కంట్రాక్టు జరిగినందున ఎవరూ కొనరాదని యిందు మూలంగా తెలియజేయడమైనది.

బండేపు సత్యనారాయణ
అడ్వొకేట్ 9-11-65.

కుర్రవాడు దొరికాడు

వెంపటి రమేష్ బాబు

తండ్రి: వెంకటప్పయ్య

వయస్సు: 10 సంవత్సరాలు. చామన ఛాయ రంగు

[illegible]: కప్పు వారు.

ఊరి పేరు: కొండూరు - అని చెప్పుచున్నాడు.

ఎడమవేలిపైన కాలినమచ్చ. 6 వ తరగతి చదువుకొనుచున్నానని చెప్పుచున్నాడు. వెంపటి ప్రమీల అనే తన అక్క మెడికల్ కాలేజీలో చదువుచున్నది అని చెప్పుచున్నాడు. క్రిందటి నెల 15 వ తేదీ నుండి గుంటూరు తాలూకా చిన కాకాని గ్రామములో మా వద్ద ఉన్నాడు. తల్లి - దండ్రులపైన బెంగపెట్టుకొని బాధ పడుచున్నాడు. ఆ కుర్రవానికి సంబంధించిన వారు వెంటనే వచ్చి తీసుకొని వెళ్ళగలరు.

ఇట్లు,
కోయ రామమూర్తి,
చిన కాకాని పోస్టు - (వయా) మంగళగిరి
గుంటూరు జిల్లా.

చైనావారు ఎత్తుకుపోయిన జవాన్లు

న్యూఢిల్లీ, నవంబరు 8

సిక్కిం సరిహద్దు నుండి ఎత్తుకుపోయిన మన ముగ్గురు సైనికులను వెంటనే తిరిగి మనకు అప్పగించాలని కోరుతూ, భారత ప్రభుత్వం యీనెల 4 వ తేదీన చైనా ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేసింది.

న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయానికి అందజేసిన [illegible]లో వారు ఎత్తుకుపోయిన మన జవాన్ల భద్రత పూర్తి బాధ్యత చైనావారిదేనని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది.

తమకు చిక్కిన ముగ్గురు భారతీయ సైనికులూ తాము ఆక్రమించిన చైనా భూభాగంలోకి చొరబడినవారని యదార్థమేనని చెప్పినట్లు చైనా పత్రికల్లో ప్రచురించబడిన వార్తను భారతప్రభుత్వం యీ లేఖలో ప్రస్తావించింది.

హైదరాబాద్‌లో పారిశ్రామిక కార్మిక ప్రతినిధుల సభ

పారిశ్రామిక మంత్రి గురుమూర్తి ఆహ్వానాలు

హైదరాబాదు, నవంబరు 8

ఆంధ్రప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి పారిశ్రామిక ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి, ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా పారిశ్రామిక సంబంధాలు కొనసాగుతున్న తీరును గురించి చర్చలు జరుపుతారు. సభకు సుమారు 450 మంది ప్రతినిధులు ఆహ్వానించబడ్డారు. హైదరాబాదులో నవంబరు పదమూడున సభ జరుగుతుంది.

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ, నవంబరు 9

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసరు 8-11-65 నాడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ పౌనులు)

ధాన్యం		75 కి	100 కి
సంబల్పు.	విజయవాడ రు.	34 50	46 00
"	కాకినాడ	34 55	46 00
"	చిత్తూరు	—	—
అక్కుల్లు:	విజయవాడ	29 25	39 00
"	తాడేపల్లిగూడెం	29 25	39 00
"	కాకినాడ	29 25	39 00
"	ఆముదాలవలస	29 25	39 00
సన్నకృష్ణకాటుకలు			
	తాడేపల్లిగూడెం	31 50	42 00
సన్నాలు:	ఆముదాలవలస	31 50	42 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	46 00
మిల్లు బియ్యం 100 కి			
సంబల్పు:	విజయవాడ		రు. 74 06
"	కాకినాడ		74 06
అక్కుల్లు:	విజయవాడ		63 00
"	తాడేపల్లిగూడెం		63 00
"	కాకినాడ		63 00
"	ఆముదాలవలస		63 00
సన్నకృష్ణ కాటుకలు:			
"	తాడేపల్లిగూడెం:		67 76
సంబల్పు:	చిత్తూరు		—
సన్నాలు:	ఆముదాలవలస		67 76
మొలకొలుకులు:	నెల్లూరు		74 06
వేరుశనగ			
కాయలు	విజయవాడ		113 04
"	నంద్యాల		116 [illegible]
"	ఆదోని		132 50
"	విజయనగరం		111 11
పప్పు	విజయవాడ		170 00
"	నంద్యాల		160 43
"	ఆదోని		165 00
"	విజయనగరం		173 33
నూనె	విజయవాడ		351 00
"	నంద్యాల		319 00
"	ఆదోని		337 00
"	విజయనగరం		344 44
అపరాలు			
కందులు	విజయవాడ		రు. 85 00
"	గుంటూరు		85 00
"	ఆముదాలవలస		—
మినుములు	విజయవాడ		80 00
	గుంటూరు		80 00
	ఆముదాలవలస		65 41
		కొత్తవి	పాతవి
పెసలు	విజయవాడ	90 00	90 00
"	గుంటూరు		94 00
"	ఆముదాలవలస		86 00
శనగలు	విజయవాడ		163 47
జొన్నలు			
అనంతపురం:	తెల్లవి		80 00
నంద్యాల	పచ్చవి		83 00
బెల్లం			
హిందూపురం	మొదటిరకం		77 00
"	మూడవరకం		43 50
చిత్తూరు	మొదటిరకం		60 00
"	మూడవరకం		46 00
జీడిపప్పు			
వేటపాలెం	అమెరికన్ రకం రు.		604 00
"	దేశవాళీ		600 00
"	బద్దలు		521 03
"	ముక్కలు		337 75
మిర్చి			
జి. టి. ఒకటవ రకం	గుంటూరు		310 00
జి. రెండవ 2వ రకం	"		340 00
జి. 3. చిన్న రకం			—
నెయ్యి			
		పల్నాడు	దేశవాళీ
గుంటూరులో		740 00	750 00
కొబ్బరికాయలు			
(వెయ్యింటికి ధరలు)		కొత్తవి:	పాతవి
విజయవాడ.		340 00	450 00
రాజమండ్రి.		310 00	453 00
పాలకొల్లు:		220 00	360 00
పసుపు			
దుగ్గిరాలలో	కొమ్ములు		91 05
"	కాయ్పాదు		117 50
"	దుంపలు		87 70
కడపలో	కొమ్ములు		97 00
"	దుంపలు		88 00
జనపనార			
విజయనగరం	మొదటిరకం		111 10
	రెండవరకం		107 17
	మూడవరకం		104 47
ఆముదాలవలసలో:	మొదటిరకం		98 83
	రెండవరకం		93 00
	మూడవరకం		95 00

ఖమ్మం జిల్లాలో శిస్తు రెమిషన్

తదితర సహాయ చర్యలుకూడా అవసరమని

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం డిమాండ్

ఖమ్మం, నవంబరు 5

ఖమ్మం జిల్లా పంటలన్నీ దెబ్బతిన్నందున శిస్తు రెమిషన్ లెవీ రద్దు లతోపాటు తదితర సహాయచర్యలను తీసుకోవాలనీ ప్రభుత్వానికి సూచిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం తీర్మానించింది.

కార్యదర్శివర్గం ఈ నెల 1 వ తేదీన ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశమైంది. సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమల గిరిప్రసాద్‌రావుగారు పాల్గొని ప్రదేశ్ సమితి నిర్ణయాలు తక్షణ కర్తవ్యాలను గురించి నివేదించారు. కార్యదర్శివర్గ సభ్యులు తమ తమ ప్రాంతాలలోని పరిస్థితులను, అనావృష్టి ఫలితంగా ఏర్పడిన కాటక పరిస్థితులను వివరించారు.

తరువాత ఈ క్రింది తీర్మానం ఆమోదించబడినది.

1, ఈ సంవత్సరం అనావృష్టి వల్ల ఖమ్మం జిల్లాలోని అన్ని తాలూకాలు క్షామానికి గురియైనాయి. జిల్లాలో పలు ప్రాంతాలనుండి వచ్చిన సమాచారంతోపాటు మేము ప్రత్యక్షంగా చూసిన దానిని బట్టి [illegible] పరిస్థితి ఏర్పడి జిల్లాలోని ప్రతి ఒకరిని ఆందోళన పరుస్తుంది. జిల్లా మెట్టప్రాంతం ప్రధానమైన వృత్తి వ్యవసాయం వరి, జొన్న, వేరుశనగ నువ్వు. పెసలు, పొగాకు, కందులు ముఖ్యపంటలు. ఈ పంటలన్నీ వర్షాధారముతో పండవలసినవే. చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు, చెరువుల [illegible]. అయినా సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే పంటే అవకాశం వున్నది.

ప్రాజెక్టుల పరిస్థితి 1 వైరా: దీని క్రింద సగానికిపైగా పంట ఎండిపోతున్న ప్రమాదమున్నది.

2. పాలేరు: దీని క్రింద కూడా కొంత పంట దెబ్బతిన్నది.

3. [illegible]: దీనిక్రింద ఎక్కువ మొత్తం ఎండిపోయినది.

చెరువులు గోళ్ళపాడు కట్టక్రింద, నేలకొండపల్లి, అశ్వారావుపేట, చెరువుల క్రింద కొంత వరకు ఆశాజనకముగా వున్నది.

జిల్లా మొత్తముగా చూసినప్పుడు ఆకాశ వాయువులుగాని చిన్న పెద్ద చెరువుల క్రింద గాని నాలుగింట మూడు వంతుల పంట పూర్తిగా దెబ్బతిన్నది.

జొన్న ప్రధానమైన ఆహార పంటలలో ఒకటి. జిల్లా అంతటా పరిస్థితి చూస్తే రెండు అణాల పంటకూడా వచ్చే ఆశలేదు. ఇప్పటికే చాలా ఎక్కువభాగం ఎండిపోతున్నది.

వేరుశనగకూడా వర్షాభావం వల్ల పీక ఎండిపోయినందున చాలాభాగం భూమిలోనే పోయినది. మిరప, పొగాకు పంటల క్రింద కొన్ని ప్రాంతాలలో అసలు నాట్లు వేయలేదు, వేసినవికూడా దెబ్బతిన్నవి. మొదటిరకం పల్లాలో తీవ్రకరువు, కాటక పరిస్థితి ఏర్పడి పశువుల మేతకూడా దుర్భర పరిస్థితి ఏర్పడినది. పశువుల [illegible] ఎండిపోయినందున మేత బొత్తిగా దొరికే పరిస్థితి లేదు.

ఇప్పటికే అనేక గ్రామాలలో బావులలో నీళ్ళు ఇంకిపోయినవి. ఇకముందు [illegible].

పై పరిస్థితుల ఫలితంగా గ్రామాలలోని రైతుల, వ్యవసాయ కార్మికుల పరిస్థితి అత్యంత దుర్భరంగా తయారైనది. రైతులు, వ్యవసాయం మీద పెట్టిన పెట్టుబడి తిరిగివచ్చే అవకాశం లేక పోగా కుటుంబ పోషణ భారమైనది. దీనికితోడు అప్పులవారి బాధ పుండుపై పుట్రలా వున్నది. వచ్చే సంవత్సరానికి పెట్టుబడి దొరకటం చాలా కష్టం.

వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఇప్పుడే అధ్వాన్నముగా వున్నది. చేయుటానికి పనులు దొరకని పరిస్థితి ఏర్పడి అనేక కుటుంబాలు పస్తులతో వుంటున్నారు.

అందువల్ల ఈ క్షామపరిస్థితి నివారణ కొరకు క్రింది తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాము.

1. ఖమ్మం జిల్లాను కరువు జిల్లాగా వెంటనే ప్రకటించాలి.

2. ఈ సంవత్సరం జిల్లా అంతటా భూమి శిస్తు రెమిషన్ యివ్వాలి.

3. లెవీ (ధాన్య సేకరణ) సేకరణను రద్దు చేయాలి.

4. అన్ని రకాల తక్కావి బకాయిలను వాయిదా వేయాలి.

5. రైతాంగానికి రానున్న సంవత్సరం వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, నాటు [illegible], ఎరువులు అప్పుగా ఇవ్వాలి.

6. ధాన్య వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి.

7. జిల్లాలోని అన్ని తాలూకాలలో మైనరు ఇరిగేషను, రోడ్లు వేయుట మొదలగు కరువు పనులు వెంటనే ప్రారంభించాలి.

8. ప్రతి గ్రామంలో ఒక 'చౌక ధాన్యపు డిపో'ను తెరవాలి.

9. పరపతి సంఘములద్వారా రైతులకు వ్యవసాయ కార్మికులకు అప్పులు మంజూరు చేయాలి,

10. ఇప్పటికి సాగుచేస్తున్న బంజరు భూములను సాగుదార్లకు వెంటనే పట్టాలు మంజూరుచేయాలి.

11. సాగుకు అయిన పచారు భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలి.

12. మధిర తాలూకా రైతు మహాసభ ఈ నెల 13వ తేదీన [illegible] గ్రామంలో మరియు జిల్లా యువజన మహాసభ డిసెంబరు మొదటి వారంలో కొత్తగూడెంలో జరుపుటకు తీర్మానించడమైనది.

13. జిల్లాలో ఏర్పడిన కరువుపరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చుటకు గ్రామ గ్రామాలనుండి మహజర్లు పంపించుటకు [illegible] ఉద్యమాన్ని ప్రారంభించాలి. (వి. వి.)

కరువు పరిస్థితిపై నూజివీడు తాలూకా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

నూజివీడు, నవంబరు 4

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నవంబరు 1 వ తేదీన శ్రీ పసుపులేటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమై యీ సంవత్సరం [illegible] తాలూకాలో ఏర్పడిన పరిస్థితిని గూర్చి చర్చించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ కర్తవ్యాలను పేర్కొంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

8 వ తేదీన తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దశిగాల జగన్నాథరావు, శ్రీ [illegible] వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి అక్కినేని సత్యనారాయణ (పోతురెడ్డిపల్లి పంచాయతీ అధ్యక్షులు) జాలివర్తి వీరభద్రయ్యగార్లు నూజివీడు ఆర్. డి. ఓ. ను కలుసుకున్నారు. తాలూకాలోని కరువు పరిస్థితులను గూర్చి వివరమైన మెమోరాండం యిచ్చి తక్షణం తీసుకోవలసిన చర్యలను గూర్చి వివరించారు.

ఆర్. డి. ఓ. సావధానంగా విని పంటల పరిస్థితిని తాను స్వయంగా తనిఖీ చేస్తున్నానని వారం రోజులలో రెమిషన్‌ను గూర్చి [illegible] చెప్పారు. మెమోరాండంలోని ఇతర విషయాలను గూర్చి పరిశీలిస్తానని చెప్పారు. మెమోరాండం కాపీ కృష్ణాజిల్లా కలెక్టరుకు పంపించబడినది. (వి. వి.)

ఉత్పత్తిదారుల నుంచి ధాన్యం లెవీ వసూళ్లు

ధాన్యసేకరణ గురించి సాధారణ విధాన నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 8

నిన్న జరిగిన ముఖ్యమంత్రుల సభలో ధాన్యసేకరణ గురించి ఒక సాధారణ పథకం రూపొందించబడిందని ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు. ఉత్పత్తిదారులమీదా, అవసరమయితే మిల్లు యజమానులు, వ్యాపారులమీదా లెవీ విధించడానికి నిర్ణయించబడింది.

ప్రస్తుతం గింజలు పోసిపెట్టవలసిన అవసరం దృష్ట్యా ఉత్పత్తిదారులమీద లెవీ విధించక తీరదనీ, ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం [illegible] సేకరణ జరుపదలచితే అభ్యంతరం వుండదనీ ఆయన అన్నారు.

[illegible] మూడు మహానగరాలలో 96 లక్షల ప్రజలకు చట్టబద్ధరేషనింగ్ అమలు జరుగుతున్నదనీ, 10 లక్షలు మించిన జనాభాగల నగరాలలో చట్టబద్ధరేషనింగు రాబోయే జనవరి 1 నుంచీ లక్షకు మించిన జనాభాగల నగరాలలో మే 1 నుంచీ చట్టబద్ధ రేషనింగు ప్రవేశపెట్టబడుతుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

శ్రీ సి. డి. పాండే (స్వతంత్ర) ప్రశ్నకు సమాధానమిస్తూ కలకత్తాలో చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టాక ఆహారధాన్యాల కొరత [illegible] అవుతున్నాయనీ, మనిషి తలకు రోజు కిచ్చే పరిమితిని 12 ఔన్సులనుంచి 10 ఔన్సులకు తగ్గించారనీ, క్లిష్ట పరిస్థితులే కొనసాగితే 8 ఔన్సులకు తగ్గించవలసి వుంటుందనీ ఆయన చెప్పారు.

రేషనులో పూర్తిగా గోధుమ తీసుకోవచ్చనో, బియ్యమూ, గోధుమా కలిపి తీసుకోవచ్చనో కార్డుదారులవారే నిర్ణయించుకోవచ్చునని, కఠిన శ్రమచేసే వారికి హెచ్చు రేషను ఇవ్వబడుతున్నదనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వానికి జార్జి న్యాండోరో హెచ్చరిక

లుసాకా, నవంబరు 8

రొడీషియా శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వంపై గట్టి పోరాటం సల్పేందుకు జాంబియాలో నివసిస్తున్న రొడీషియా నల్ల జాతివారు తమ మాతృదేశానికి వెళ్ళగలరని, నిషేధించబడిన రొడీషియన్ జాతీయ సంస్థ ప్రధాన కార్యదర్శి జార్జి న్యాండోరో రొడీషియా శ్వేత జాతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటన చేస్తుందని రొడీషియా మైనారిటీ శ్వేత జాతి ప్రభుత్వం చేసే బెదిరింపులపై జార్జి న్యాండోరో పై విధంగా ఆ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రొడీషియన్ జాతీయ సంస్థ ఎన్‌కోమో అధ్యక్షుడు. రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వం ఆయనను జైలులో నిర్బంధించింది.

జాంబియా రాజధాని లుసాకాలో జరిగిన రొడీషియా జాతీయుల సమావేశంలో జార్జి న్యాండోరో మాట్లాడుతూ, రొడీషియా మైనారిటీ శ్వేతజాతి ప్రభుత్వంపై పోరాటం సల్పేందుకు తమ మాతృదేశం వెళ్ళబోతున్నాను, ఏదో ఒక సమయంలో పిలుపు రాగలదని, అందుకు రొడీషియా ఆఫ్రికన్లు సంసిద్ధంగా వుండవలసిందని అయన చెప్పారు.

భారత సోవియట్ సాంస్కృతిక మండలి అధ్వర్యాన జరిగిన నవంబరు విప్లవ దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న శ్రీ రాజగోపాలరావు కూర్చున్నవారు ఎడమనుండి శ్రీ ఏ. శ్రీరామమూర్తి, దోర్బల శేషాద్రిశాస్త్రి. శ్రీ వై. వి. కృష్ణారావు

రాయల్ కమిషన్ ఏర్పాటుకు స్మిత్ నిరాకరణ

శాలిస్‌బరీ, నవంబరు 8

రొడీషియా ప్రస్తుత రాజ్యాంగం ప్రాతిపదికపై స్వాతంత్ర్యం ప్రకటించే విషయంలో రొడీషియా దేశ ప్రజల అభిప్రాయ సేకరణకు రాయల్ కమిషన్ నియమించాలన్న బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనను ప్రధాని ఇయాన్‌స్మిత్ నిరాకరించారు.

బ్రిటిష్ ప్రధాని విల్సన్‌కు నేటి రాత్రి ఇయాన్ స్మిత్ ఒక సందేశం పంపించారు. రాయల్ కమిషన్ నియామకం చేయాలన్న బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనను ఆయన తన సందేశంలో తిరస్కరించారు.

రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై చర్చించే నిమిత్తం మూడో తమ మధ్య మరొకసారి సమావేశం జరగాలని బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్న తనకు పంపించిన ప్రతిపాదన, రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై జరుగుతున్న చర్చలు ఇంకా పరిష్కారం కాలేదని సూచిస్తున్నదని, ఇయాన్ స్మిత్ అన్నాడు.

రొడీషియా మంత్రివర్గ సమావేశానంతరం నేడు ఇయాన్ స్మిత్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, విల్సన్ పంపించిన తాజా ప్రతిపాదనను బట్టి లండన్‌లో గత మాసంలో తమ మధ్య సంప్రదింపులు జరిగిన నాటికి తాము ఎక్కడవున్నామో, నేటికి అక్కడే వున్నాము. పరిస్థితిలో మార్పు లేదని తాను భావిస్తున్నానని అన్నారు. తమ ఇరు ప్రభుత్వాలమధ్యగల అభిప్రాయాలు ఒకదాని కొకటి పొందిక లేనివని తామిద్దరూ అంగీకరించామని స్మిత్ అన్నాడు.

రొడీషియా ప్రధాన న్యాయమూర్తి లండన్ ప్రయాణం

ఇయాన్ స్మిత్ తరువాత నేడు పరోక్ష ప్రకటనచేస్తూ రొడీషియా ప్రధాన న్యాయమూర్తి సర్ హ్యూ బీడిల్ [illegible] సెలవుపైన లండన్ వెళుతున్నారని అయితే ఆయన పూర్తిగా తన స్వంత బాధ్యతపైననే లండన్ వెళుతున్నారని అన్నారు.

బ్రిటిష్ప్రభుత్వం ప్రతిపాదించిన రాయల్ కమిషన్‌కు రొడీషియా ప్రధానన్యాయమూర్తి సర్ హ్యూ బీడిల్‌ని ఛైర్మన్‌గా సూచించటం జరిగింది. ఈయనను తనతో చర్చలకు లండన్ పంపించవలసిందిగా విల్సన్ తన నిన్నటి ప్రతిపాదనలలో కోరారు.

టికమార్. జోధ్‌పూర్‌లలో కాశ్మీరను పాకిస్తాన్‌లో చూపించే "ఇస్లామియా" అనే కాలండరు పంచుతున్నందుకు అష్టరిని అరెస్టు చేశారు.

టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు ఈ క్రిందివి సప్లైచేయుటకు 15.11.65 సాయంత్రం 4 గంటల వరకు తీసుకోబడును.

1. 1470 మీటర్లు హ్యాండ్‌లూమ్ ఖాకీ కోటింగ్ క్లాత్.

2. 1200 మీటర్లు హ్యాండ్‌లూమ్ ఖాకీ మ్యాటీ క్లాత్.

స్పెసిఫికేషన్లు, టెండరు ఫారములు దరఖాస్తు పెట్టి ఆఫీసు మున్సిపాలిటీ హెల్తు ఆఫీసరు నుండి పొందవచ్చును.

(సం.) సి. సాంబశివరావు
మున్సిపల్ హెల్త్ ఆఫీసరు
మరియు సెక్రటరీ ఇన్‌ఛార్జి.

మీ పిల్లలకు వినోదాన్ని విజ్ఞానాన్ని కలిగించేవి

బాకు	రు. 4.50
బొమ్మల కథలు	0.75
చిన్నారి కోడిపుంజు - బంగారు మేనిగాను	0.37
ఇదేం పిట్ట?	0.44
ఎవరు 'మ్యావ్' అన్నారు?	0.31
మూడు ఎలుగులు	0.37
బానుక	0.35
గమ్మత్తు బొమ్మలు	0.45

పోస్టేజి అదనం. ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాద్.

ADMARK

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ సూచించిన పనికి సీలువేసిన టెండర్లు 'ఏ' క్లాసు కంట్రాక్టర్ల నుండి యస్. యస్. కంట్రాక్టు ఫారముతో సూపరింటెండింగ్ ఇంజనీరు విజయవాడ సర్కిల్ వారిచే విజయవాడలో నున్న వారి ఆఫీసులో 15.12.65 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును, మిగతా వివరములు దరఖాస్తు పెట్టుకొనిన [illegible].

పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ధరావత్తు
జాతీయ రహదారి నెం. 5 కు విజయవాడ వద్ద [illegible] మైలులో కృష్ణా బ్యారేజికి ఉత్తరపు వైపున ఎప్రోచ్ రోడ్డును విస్తరించుట. (మొదట రీచిలో 0.535 మైలు నుండి 2.875 మైలు వరకూ)	రూ. 10.20	రూ. 11,100

టెండరు ఫారములకొరకు దరఖాస్తు 4-12-65 లోగా చేరునట్లు పర్సనల్ అసిస్టెంటు టూ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిపేర పంపుకొనవలెను.

(సం.) పి. వెంకటపతిరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
విజయవాడ సర్కిల్.

ముదునూరుపల్లి యువజనసంఘం

విజయవాడ, నవంబరు 4

విజయవాడ తాలూకా ముదునూరుపల్లి గ్రామ యువజనసంఘ కార్యకర్తల సమావేశం ఈ నెల 1 వ తేదీరాత్రి జరిగింది. సమావేశానికి శ్రీ కిలారు భద్రయ్యగారు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా యువజనసంఘ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు.

తరువాత గ్రామంలో వెంటనే యూత్ క్లబ్ స్థాపించి ఆటల కార్యక్రమాలు [illegible] నిత్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు శ్రీ మేడిది రామబ్రహ్మారావు [illegible] శ్రీ కిలారు భద్రయ్య అధ్యక్షులుగా ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

గ్వాలియర్ అంతర్ రాష్ట్ర మోసగాళ్ళ ముఠాను అహమదాబాదు పోలీసులు అరెస్టు చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

దిగువ తెలియపర్చబడిన స్టోర్సు సప్లయిచేయుటకు అతి తక్కువ సీల్డు కొటేషన్లు ప్యాకెట్లలో కోరబడుచున్నవి.

వరుస నెం	టెండరు ఎంక్వైరీ నెంబరు, తేదీ	క్లోజింగ్ టైము తేదీ	ఓపెనింగ్ టైము తేదీ	టెండరు ఫారం ఖరీదు	టెండరు ఫారంలు స్వీకరించుటకు ఆఖరు తేదీ: స్థానిక సంస్థలు	టెండరు ఫారంలు స్వీకరించుటకు ఆఖరు తేదీ: బయట సంస్థలు
1.	Tan/SF/Rc/ 65-66/165	గం 2.00 సాయంత్రం 17.12.65	గం 3.00 సాయంత్రం 17.12.65	రు 10.20	16.12.65	14.12.65

ఒక సంవత్సర కాలమునకు, రేటు కాంట్రాక్టు పద్ధతిమీద స్టీల్ ఫర్నిచర్ (ఆఫీసు అండ్ హాస్పిటల్) సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

నోటు:—స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో డైరెక్టరు, స్టోర్సు పర్చేజ్ అండ్ ఇండస్ట్రియల్ మార్కెటింగ్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారి పేర డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని, లేదా దిగువ హెడ్డు క్రింద [illegible] డైరెక్టరు, స్టోర్సు పర్చేజ్ అండ్ ఇండస్ట్రియల్ మార్కెటింగ్, హైదరాబాద్-1 వారికి పంపి టెండరు ఫారములు, వివరములు గల స్పెసిఫికేషన్లు మరియు జనరల్ షరతులు వగైరాలు పొందవచ్చును.

మేజర్ హెడ్ : XX Supplies and Disposals.
మైనర్ హెడ్ : (A) Supplies and Disposals other Misc Receipts.
సబ్ హెడ్ : Central Stores Pugchase Drpartment.
వివరములు : Sale of Tender Form No.

(సం.) వి. యస్. దీక్షితులు
డైరెక్టరు
స్టోర్సు పర్చేజ్ అండ్ ఇండస్ట్రియల్ మార్కెటింగ్ హైదరాబాద్-1

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ - 4. (సహాయ సంపాదకుడు ఏటుకూరు బలరామమూర్తి).